# డెబిట్ కార్డుల కొరకు షరతులు మరియు నిబంధనలు

ఒక ఖాతాదారు మరియు/లేదా ఖాతాదారుచే పేర్కొనబడిన మరెవరైనా వ్యక్తికి ఆర్‌బిఎల్ బ్యాంకు మరియు భారతీయ రిజర్వు బ్యాంకుచే ఎప్పటికప్పుడు జారీ చేయబడి అమలు చేయబడే నియమాలు మరియు నిబంధనల ద్వారా అందించబడే డెబిట్ కార్డుల జారీ మరియు వాడకమునకు మరియు నియంత్రణ చేయడానికి ఈ షరతులు మరియు నిబంధనలు వర్తిస్తాయి.

ఆర్‌బిఎల్ బ్యాంకుచే ఎప్పటికప్పుడు ఏర్పరచబడిన ఏవైనా ఇతర షరతులకు ఈ షరతులు మరియు నిబంధనలు ("షరతులు") అదనంగా ఉంటాయి. షరతులకు గల అనుబంధములు అన్నీ ఈ షరతులకు అంతర్భాగంగా రూపొందుతాయి.

## నిర్వచనములు:

ఈ షరతులు మరియు నిబంధనలలో, ఇందులోని విషయము లేదా సందర్భానికి ఏదైనా విరుద్ధంగా ఉంటే తప్ప, ఈ క్రింది పదాలు/ సమాసములు ఈ క్రింద పేర్కొనబడినటువంటి అర్థాలనే కలిగి ఉంటాయి:

"ఖాతా" అనగా, కార్డు యొక్క వాడకము ద్వారా నిర్వహణ కొరకు ఆర్‌బిఎల్ బ్యాంకుచే అర్హత గల ఖాతా/లుగా హోదా కల్పించబడిన పొదుపు మరియు/లేదా కరెంట్ ఖాతా అని అర్థము.

"ఖాతా స్టేట్‌మెంట్" అనగా, ఆ తేదీ నాటికి ఖాతాలో చేపట్టబడిన లావాదేవీలు మరియు నిల్వ మొత్తమును కూర్పు చేసి, మరియు ఆర్‌బిఎల్ బ్యాంకు సముచితమని భావించిన మరేదేని ఇతర సమాచారమును చేర్చి, ఆర్‌బిఎల్ బ్యాంకుచే ఎప్పటికప్పుడు కార్డుదారుకు కాలానుగతంగా పంపించబడే ఖాతా స్టేట్‌మెంట్ అని అర్థము.

"ఖాతాదారు" అనగా ఆర్‌బిఎల్ బ్యాంకుతో ఒక ఖాతా కలిగియున్న వ్యక్తులు, యాజమాన్యాలు, టిఎఎస్‌సి (ట్రస్టు, అసోసియేషన్, సొసైటీలు, క్లబ్బులు) భాగస్వామ్య సంస్థ, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ప్రైవేటు కంపెనీలు మరియు ఎల్‌ఎల్‌పి సంస్థలు, లేదా కంపెనీ అని అర్థము. ఏది ఏమైనా సేవింగ్స్ ఖాతా విషయములోనైతే, "ఖాతాదారు" అంటే, బ్యాంకుతో అట్టి ఖాతా కలిగియున్న వ్యక్తులు మాత్రమే అని సూచించబడుతుంది.

"అఫిలియేట్" అనగా ఈ క్రింది అర్థమును చేరి ఉంటుంది: ఆర్‌బిఎల్ బ్యాంకు యొక్క ఏదైనా హోల్డింగ్ కంపెనీ లేదా అనుబంధ కంపెనీ, లేదా ఆర్‌బిఎల్ బ్యాంకు యొక్క నియంత్రణలోని లేదా ఉమ్మడి నియంత్రణ లోని వ్యక్తి, లేదా ఆర్‌బిఎల్ బ్యాంకు ఒక ప్రత్యక్ష లేదా ప్రయోజనపూర్వక ఆసక్తి కలిగియున్న లేదా 26% కి మించి వోటింగ్ సెక్యూరిటీల యొక్క నియంత్రణ కలిగియున్న ఎవరైనా వ్యక్తి. ఈ క్లాజు యొక్క ఉద్దేశ్యం కోసం, ఎవరైనా వ్యక్తికి

సంబంధించి వాడినప్పుడు వ్యాకరణ వ్యత్యాసాలతో కలుపుకొని "నియంత్రణ" అనగా, ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీ, వోటును చేపట్టే సెక్యూరిటీల స్వంతదనము ద్వారా గానీ, ఒప్పందముచే లేదా ఇతరత్రా దేనిద్వారా అయినా గానీ అట్టి వ్యక్తి యొక్క యాజమాన్యము మరియు పాలసీలను నిర్దేశించు అధికారము అని అర్థము; మరియు "వ్యక్తి" అనగా ఒక కంపెనీ, కార్పొరేషన్, భాగస్వామ్య సంస్థ, ట్రస్టు లేదా ఏదైనా ఇతర ప్రతిపత్తి లేదా సంస్థ లేదా ఏదైనా కానీ సంఘము అని అర్థము. "ఎటిఎం" అనగా, ఇండియాలో కానీ లేదా విదేశాలలో కానీ, ఆర్‌బిఎల్ బ్యాంకుది కానీ లేదా నిర్దిష్టంగా పేర్కొనబడిన పంపక నెట్‌వర్క్ ది కానీ, దాని వద్ద, ఇతర విషయాలతో పాటుగా, కార్డుదారు అతని కార్డును ఉపయోగించి ఆర్‌బిఎల్ బ్యాంకు వద్ద గల అతని ఖాతా లోని నిధులను ప్రాప్యత చేసుకోగలిగినట్టి ఆటోమేటెడ్ టెల్లర్ మెషీన్ అని అర్థము.

"కార్డు" అనగా, ఇండియాలోని ఖాతాదారుకు మరియు/లేదా ఖాతాదారుచే ఆర్‌బిఎల్ బ్యాంకుకు పేర్కొనబడిన మరెవరైనా వ్యక్తికి జారీ చేయబడిన ఆర్‌బిఎల్ బ్యాంకు డెబిట్ కార్డు అని తెలియజేస్తుంది.

"కార్డుదారు" లేదా “కస్టమరు” అనగా, ఆర్‌బిఎల్ బ్యాంకు ఖాతా కలిగియున్న వ్యక్తి లేదా ఖాతాదారుచే కార్డు జారీ చేయబడేందుకు అధీకృతం చేయబడినట్టి మరియు కార్డును కలిగియుంటూ/ ఉపయోగించడానికి అధీకృతపరచబడిన ఎవరైనా వ్యక్తి అని అర్థము.

"దేశీయ లావాదేవీలు" అనగా, కార్డుదారుచే, భారతదేశం లోపున దేశీయంగా చెల్లుబాటు అయ్యే అతని డెబిట్ కార్డుపై ఎంటర్ చేయబడినటువంటి లావాదేవీలను తెలియజేస్తుంది.

“డూ నాట్ కాల్” అనేది, ప్రొమోషన్ సంబంధిత కాల్స్/ SMS అందుకోవాలా లేక వద్దా అనే ఒక ఎంపికను మీకు ఇస్తుంది.

"అంతర్జాతీయ లావాదేవీలు" అనగా, కార్డుదారుచే, ఇండియా, నేపాల్ మరియు భూటాన్ వెలుపల అంతర్దేశీయంగా చెల్లుబాటు అయ్యే అతని డెబిట్ కార్డుపై ఎంటర్ చేయబడినటువంటి లావాదేవీలను తెలియజేస్తుంది.

“ఇంటర్నెట్ వెబ్‌సైట్” అనగా, ఈ వెబ్‌సైట్ల ద్వారా కొనుగోలు చేసిన వస్తువులు మరియు సేవల కొరకు కార్డుదారుచే చేయాల్సియున్న చెల్లింపుల కోసం కార్డును అంగీకరించడానికి ఎక్కడైనా నెలకొల్పబడిన మర్చంట్ వెబ్‌సైట్లు లేదా ఇతరత్రా, ఇతర వెబ్‌సైట్లతో చేరి కార్డును స్వీకరిస్తామని ప్రకటించే స్టోరులు, దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్ళు, యుటిలిటీ కంపెనీలు, రైల్వేలు మరియు విమానయాన సంస్థలు చేరి ఉంటాయి.

"మర్చంట్ వ్యవస్థాపన" అనగా, ఎక్కడైనా ఉన్నటువంటివి, ఒక కార్డు (వీసా/ మాస్టర్‌కార్డ్/రూపే లేదా అటువంటి ఏదేని కార్డ్ నెట్‌వర్క్ చే జారీ చేయబడిన) ను స్వీకరించునట్టి భౌతిక మరియు/లేదా వర్చువల్ వ్యవస్థాపనలు మరియు ఇతరత్రా పైకి స్టోరులు, దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్ళు మరియు విమానయాన నగదు అడ్వాన్సు కేంద్రాలు, ఎటిఎం లు మరియు మెయిల్ ఆర్డర్ ప్రకటనదారులతో సహా (రిటెయిలర్లు, పంపిణీదారులు లేదా తయారీదారులు) ను చేరి ఉంటాయి.

"మర్చంట్" అనగా, ఒక మర్చంట్ వ్యవస్థాపనను స్వంతంగా కలిగియున్న లేదా నిర్వహించే లేదా ఆపరేట్ చేసే ఎవరైనా వ్యక్తి అని అర్థం.

“వన్-టైమ్ పాస్‌వర్డ్ (ఓటిపి)” అనేది, వాడుకదారును ఒక సింగిల్ లావాదేవీ లేదా సెషన్ కొరకు అధీకృతపరచేందుకు ఆటోమేటిక్ గా ఉత్పన్నమయ్యే వరుస అంకెలు లేదా అంకెలు-అక్షరాలతో కూడినది.

"PIN" అనగా, ఆర్‌బిఎల్ బ్యాంక్ చే కార్డుదారుకు కేటాయించబడిన లేదా కార్డుకు సంబంధించి కార్డుదారుచే ఎంచుకోబడిన రహస్య వ్యక్తిగత గుర్తింపు సంఖ్య అని అర్థము.

"పిఓఎస్ టెర్మినల్" అనగా, ఇండియాలో గానీ లేదా విదేశాలలో గానీ మర్చంట్ వ్యవస్థాపనల వద్ద కార్డు లావాదేవీలను జరపగల సమర్థత కలిగి, వాటి వద్ద, ఇతర విషయాలతో పాటుగా, కార్డుదారు తన కార్డుతో అనుసంధానించబడిన ఖాతా నుండి నిధుల్ని ప్రాప్యత చేసుకోవడానికి తన కార్డును ఉపయోగించడానికి వీలు కల్పించే పాయింట్ ఆఫ్ సేల్ (పిఓఎస్) ఎలక్ట్రానిక్ టెర్మినల్స్ అని అర్థము.

"ప్రాథమిక ఖాతా" అనగా, కార్డుకు అనుసంధానం చేయబడినట్టి ప్రాథమిక ఖాతా అన్నమాట.

"ఆర్‌బిఎల్ బ్యాంక్" లేదా “బ్యాంక్” అనగా, భారత కంపెనీల చట్టము, 1913 క్రింద చేర్చుకోబడి, తన రిజిస్టర్డ్ కార్యాలయమును షాహుపురి, కొల్హాపూర్ – 416001 వద్ద మరియు తన కార్పొరేట్ కార్యాలయమును వన్ ఇండియాబుల్స్ సెంటర్, టవర్ 2, 6 వ ఫ్లోరు, 841 సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబై 400 013 వద్ద మరియు తన కార్యాలయాలలో ఒకటిని 9 వ ఫ్లోరు, టెక్నిప్లెక్స్-I, ఆఫ్ వీర్ సావర్కర్ ఫ్లై ఓవర్, గోరేగాంవ్ (వెస్ట్), ముంబై - 400062 వద్దనూ కలిగియుండి తన శాఖలు (వాటి వివరణ ఈ విషయానికి లేదా సందర్భానికి విరుద్ధంగా ఉంటే తప్ప, వాటి వారసులు, ప్రతినిధులు మరియు కేటాయింపుదారుల్ని చేరి ఉంటుంది), కార్డు యొక్క యజమానులు/ స్వంతదారుల ద్వారా పని చేస్తున్న ఒక కంపెనీ అయిన ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ అని అర్థము.

"ఆర్‌బిఎల్ బ్యాంక్ కస్టమర్ కేర్ కాల్ సెంటర్" అనగా, ఆర్‌బిఎల్ బ్యాంక్ చే అందజేయబడే ఆర్‌బిఎల్ బ్యాంక్-ఫోన్ బ్యాంకింగ్ సర్వీసును తెలియజేస్తుంది, అది కార్డుదారులు అందరికీ అందుబాటులో ఉంటుంది. ఆర్‌బిఎల్ బ్యాంక్ కస్టమర్ కేర్ కాల్ సెంటర్ సేవలను పొందే కార్డుదారులు అందరూ ఈ విషయంగా ఏర్పరచబడిన షరతులు మరియు నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుంది. కాల్ సెంటరును 1800 123 8040 పై ఆశ్రయించవచ్చు.

"ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్" అనగా, ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ అయిన www.rblbank.com అని అర్థము.

"షేర్డ్ నెట్‌వర్క్" అనగా, కార్డులను అనుమతించే రూపే/వీసా/మాస్టర్‌కార్డ్ లేదా ఏవేని ఇతర నెట్‌వర్క్‌లు అని అర్థం.

'టారిఫ్ అనుబంధము' అనగా, కార్డుపై అందజేయబడే సేవల కొరకు వర్తించే ఛార్జీలను వివరిస్తూ తెలియజేసే అనుబంధపత్రము. ఈ మార్పులు ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క సంపూర్ణ విచక్షణ మేరకు లోబడి ఉంటాయి. మామూలుగా ఏవైనా ఛార్జీలలలో చేయబడే మార్పులు కార్డుదారుకు 1 నెల ముందస్తుగా నోటీసు ఇచ్చిన మీదట భవిష్యత్తులో అమలు జరిగేలా మాత్రమే చేయబడతాయి.

"లావాదేవీలు" అనగా ఒక కార్డును ఉపయోగించి ఒక కార్డుదారుచే ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీ ఒక లావాదేవీని అమలు చేయడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ కు ఇవ్వబడిన ఏదైనా సూచన అని అర్థము.

"ఆర్‌బిఎల్ బ్యాంక్ యేతర ఎటిఎం లావాదేవీ": ఒక కార్డుదారు/కస్టమరుచే ఒక ఆర్‌బిఎల్ బ్యాంక్ యేతర ఎటిఎం వద్ద చేపట్టబడిన ఏవేని లావాదేవీలు.

"టోకెన్" అనగా ఒక కార్డుకు మ్యాప్ చేయబడినట్టి ఒక సరోగేట్ సంఖ్య. చెల్లింపులు చేయడానికి ఒక ప్రత్యామ్నాయ రూపం అంశముగా టోకెన్ అనేది ఉపయోగించబడుతుంది.

"టోకెన్ సర్వీస్" అనగా, చెల్లింపు ఖాతా క్రెడెన్షియల్స్ యొక్క టోకెనైజేషన్ కి వీలు కల్పించడానికై షేర్డ్ నెట్‌వర్క్ (రూపే/వీసా/మాస్టర్‌కార్డ్) చే సేవలు అందుబాటు చేయడానికి, చెల్లింపులు చేయడానికి గాను టోకెనైజేషన్ చేయబడిన చెల్లింపు ఖాతా క్రెడెన్షియల్స్ వాడకానికి మరియు నెట్‌వర్క్ (రూపే/వీసా/మాస్టర్‌కార్డ్) చే ఎప్పటికప్పుడు సేవలు అందించబడి అప్‌డేట్ చేయడం వంటి టోకెన్-లైఫ్ సైకిల్ యాజమాన్యము అని అర్థం.

## భాష్యము/భాషాంతరీకరణలు:

a) ఏకవచనానికి సూచికలు అన్నీ బహువచనానికీ మరియు అటుదిటుగానూ వర్తిస్తాయి మరియు "చేరి ఉంటుంది" అనే పదమును "పరిమితి లేకుండా" అని భావించాలి.

b) ఏదైనా లింగమును తెలియబరచే పదాలు ఇతర లింగమునకు కూడా వర్తిస్తాయి.

c) ఏదైనా శాసనము, అత్యాదేశము లేదా ఇతర చట్టమునకు సూచిక అంటే, అందులో అన్ని నిబంధనలు మరియు ఇతర సాధనాలు మరియు అన్ని క్రోడీకరణలు, సవరణలు, పునః-అమలు లేదా ప్రస్తుతానికి అమలులో ఉన్న వాటికి మార్పిడులను చేరి ఉంటాయి.

d) అన్ని శీర్షికలు, లావు అక్షరాలు మరియు ఇటాలిక్స్ (ఏవైనా ఉంటే) సూచిక సౌకర్యం కొరకు మాత్రమే జొప్పించబడ్డాయి మరియు ఎటువంటి పరిమితిని పేర్కొనవు లేదా షరతుల యొక్క అర్థము లేదా తర్జుమాను ప్రభావితం చేయవు.

e) వీసా/ మాస్టర్‌కార్డ్/ రూపే/ ఎన్‌పిసిఐ నిబంధనలకు సూచికలు తన నెట్‌వర్క్ యొక్క సభ్య బ్యాంకులన్నింటికీ వీసా/ మాస్టర్‌కార్డ్/ రూపే చే జారీ చేయబడిన మార్గదర్శకాలకు సంబంధించి ఉంటాయి.

f) సాధారణ క్లాజుల చట్టములో ఏర్పరచబడిన తర్జుమా యొక్క నియమాలు, దీని విషయానికి లేదా సందర్భానికి విరుద్ధంగా ఉంటే తప్ప, ఇందులో చేర్చబడిన విధంగానే ఆ షరతులకు వర్తిస్తాయి.

## షరతుల వర్తింపు:

## షరతులు:

ఈ షరతులు మరియు నిబంధనలు కార్డుదారు మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ మధ్య ఒప్పందమును రూపొందిస్తాయి. కార్డు దరఖాస్తు ఫారముపై సంతకం చేయడం ద్వారా లేదా కార్డు అందినట్లుగా లిఖితపూర్వకంగా రశీదు ఇచ్చి తెలియజేయడం ద్వారా లేదా కార్డు యొక్క వెనుక వైపున సంతకం చేయడం ద్వారా, లేదా కార్డుతో ఒక లావాదేవీని నిర్వర్తించడం ద్వారా లేదా కార్డు యొక్క పిఓఎస్ యాక్టివేషన్ కోరడం ద్వారా లేదా ఎటిఎం ద్వారా యాక్టివేషన్ చేయించుకోవడం ద్వారా లేదా రికార్డులో ఉన్న అతని చిరునామాకు కార్డును పంపించిన తర్వాత 10 రోజులు గడచిన మీదట కార్డుదారు ఈ షరతులు మరియు నిబంధనలను బేషరతుగా స్వీకరించి మరియు వాటికి అంగీకరించినట్లుగా భావించబడుతుంది. ఈ షరతులు మరియు నిబంధనలు అదనం అయి ఉంటాయి మరియు కార్డుదారు యొక్క ఖాతాకు సంబంధించిన షరతులు మరియు నిబంధనలను తక్కువ చేసేవిగా ఉండవు. ఏవైనా సేవలు/ సౌకర్యాలు/ ఆఫర్లను పొందుతున్న కార్డుదారులు అన్ని వేళల్లోనూ ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఎప్పటికప్పుడు

సమయానుగుణంగా అట్టి సేవలు/ సౌకర్యాలు/ ఆఫర్ల కొరకు ఏర్పరచబడిన షరతులు మరియు నిబంధనలకు కట్టుబడి ఉంటారు. ఒకవేళ కస్టమరు గనక షరతులు మరియు నిబంధనలతో సమ్మతి వహించకపోతే / ఏదైనా ఇతర ఒప్పందము లేదా బ్యాంకుతో చేసుకున్న కట్టుబాటు క్రింద వైఫల్యం చెందితే/ కస్టమరు గనక మరణిస్తే/ దివాలా అయిన మీదట/ ఎగవేతకు పాల్పడితే/ కస్టమరుపై అటువంటివే ఇతర అభియోగాలు మోపబడినట్లయితే, బ్యాంకు కార్డును రద్దు చేస్తుంది. కార్డు యొక్క జారీ:

ఖాతాదారు నుండి అభ్యర్థనను అందుకున్న ప్రాతిపదికపై ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఖాతాదారుకు కార్డు జారీ చేయబడుతుంది. అలా అందుకునే ఈ అభ్యర్థన ఖాతాను తెరచే సమయములోనైనా కావచ్చు (ఖాతాను తెరచే దరఖాస్తు ఫారము ద్వారా), లేదా ఖాతాను తెరచిన తర్వాత తదుపరి సమయములో బ్రాంచ్ కి లేఖ ఇవ్వడం ద్వారా అయినా కావచ్చు. కస్టమరు ఎస్.ఎం.ఎస్/ఇమెయిల్/ఇంటర్నెట్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా మరియు కాంటాక్ట్ సెంటరు లేదా బ్యాంకు అభ్యర్థన స్వీకారము యొక్క అధీకృత రూపముగా ఉంటూ కస్టమర్లకు తెలియజేయగల ఏదైనా అట్టి ఛానల్ ద్వారా కూడా అదనంగా ఒక కార్డు కొరకు అభ్యర్థించవచ్చు. ఒక కస్టమరు తన ఖాతాపై తీసుకోవాలనుకుంటున్న కార్డు యొక్క రకమును ఎంచుకోవలసి రావచ్చు మరియు కార్డుతో ముడిపడి ఉన్న రుసుములను చెల్లించాల్సిన అవసరం కూడా ఉంటుంది. కార్డు వ్యక్తిగతంగా ఒక వ్యక్తికి జారీ చేయబడుతుంది మరియు వ్యక్తిగత-యేతర కస్టమర్ల కొరకు ఆపరేషన్ రూపము ఉమ్మడిగా ఉండనప్పుడు మాత్రమే జారీ చేయబడుతుంది. ఒక ప్రవాస భారతీయుని ఖాతాకు తప్పనిసరి ఖాతాదారు అయిన వ్యక్తి నుండి అభ్యర్థన మీద బ్యాంకు తన విచక్షణ మేరకు ఒక డెబిట్ కార్డును అతనికి జారీ చేయవచ్చు. కార్డు దేశీయ వాడకము కొరకు అయి ఉంటుంది మరియు బ్యాంకు యొక్క ఛార్జీల షెడ్యూలు ఆధారంగా ఛార్జీ చేయబడుతుంది. అవసరమైన ఫారములతో పాటుగా తప్పనిసరిగా కావలసిన డాక్యుమెంటేషన్ ఎప్పటికప్పుడు మారుతూ ఉండవచ్చు. వాటిని ఆర్‌బిఎల్ బ్యాంక్ బ్రాంచీల నుండి తీసుకోవాల్సి ఉంటుంది/అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

కస్టమర్లు తమ డెబిట్ కార్డును మరొక వేరియంట్ కు ఉన్నతీకరించుకునే ఆప్షన్ ని కూడా ఆర్‌బిఎల్ బ్యాంక్ అందజేయవచ్చు. అటువంటి ఉదంతములో, కస్టమరు యొక్క ప్రస్తుత డెబిట్ కార్డు కస్టమరుచే కొత్త కార్డు యొక్క వాడకం అనంతరం లేదా కొత్త కార్డు జారీ చేయబడిన 60 రోజుల లోపున బ్లాక్ అవుతుంది. ఈ ఉన్నతీకరణ కొరకు రుసుములు సమయాన్ని బట్టి మరియు ఆయా కేసును బట్టి తేడాగా ఉండవచ్చు. అతని నుండి అట్టి అభ్యర్థనను తీసుకునే ముందుగా సంబంధిత ధర గురించి కస్టమరుకు ముందస్తుగా తెలియజేయడం జరుగుతుంది.

## కార్డు యొక్క యాక్టివేషన్:

కస్టమరుకు డెబిట్ కార్డు క్రియాశీలకంగా లేని స్థితిలో పంపిణీ చేయబడుతుంది. కస్టమరు అతని/ఆమె యొక్క కార్డును యాక్టివేట్ చేసుకోవడానికై తనకు అందుబాటు లోని ఏ మార్గము ద్వారానైనా అనగా., Mobank, ఇంటర్నెట్ బ్యాంకింగ్, SMS మొదలగు వాటి ద్వారా PIN జనరేట్ చేసుకోవాల్సి ఉంటుంది.

కార్డును జారీచేయు/తిరిగి జారీ చేయు సమయములో కార్డు కేవలం దేశీయ ఎటిఎం మరియు పిఓఎస్ కొరకు మాత్రమే సక్రియపరచబడుతుంది. ఇంటర్నేషనల్, ఆన్‌లైన్, మరియు కాంటాక్ట్ లెస్ వంటి లావాదేవీ యొక్క ఇతర రూపాలను కస్టమరు, బ్యాంకుచే అనుమతించబడినట్లుగా మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ , బ్రాంచ్, IVR, మొదలగు మార్గాలను ఉపయోగించి సక్రియం చేసుకోవచ్చు. కస్టమరు ఏ సమయములోనైనా సరే ఈ లావాదేవీల రూపమును స్విచ్ ఆన్/ఆఫ్ చేసుకోవచ్చు లేదా ఈ లావాదేవీ ప్రతి ఒక్కదానికీ ఒక లావాదేవీ పరిమితిని ఏర్పరచుకోవచ్చు.

## కార్డు యొక్క ప్రయోజనాలు:

కార్డుదారు ఏదైనా ATM/ ఆర్‌బిఎల్ బ్యాంక్ బ్రాంచ్ వద్ద నగదును విత్‌డ్రా/ప్రాప్యత చేసుకోవచ్చు, మర్చంట్ వ్యవస్థాపనల వద్ద (ఆన్లైన్ లేదా ఆఫ్ లైన్) చెల్లింపులు చేయవచ్చు, అతని ఖాతా నిల్వమొత్తం గురించి సమాచారము చూసుకోవచ్చు, కార్డును ఉపయోగించడం ద్వారా ATMలు/ఆర్‌బిఎల్ బ్యాంక్ కస్టమర్ కేర్ వద్ద పరిమిత సంఖ్యలోని లావాదేవీలతో మినీ స్టేట్‌మెంట్ లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఎప్పటికప్పుడు పేర్కొనబడే విధమైన ఏవైనా సేవలను అందుకోవచ్చు. కార్డు యొక్క వాడకము ద్వారా అట్టి సేవలలో దేనినైనా అందుకునే కార్డుదారులు అట్టి సేవలకు సంబంధించి ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఏర్పరచబడిన మరియు ఎప్పటికప్పుడు సవరించబడే షరతులు మరియు నిబంధనలకు కట్టుబడి ఉంటారు. సంబంధిత కార్డు ఎటిఎం ల వద్ద మరియు మర్చంట్ వ్యవస్థాపనల వద్ద దేశీయ లావాదేవీలు మరియు అంతర్జాతీయ లావాదేవీల కొరకు వాడకానికి చెల్లుబాటులో ఉంటుంది. అయినప్పటికీ, ఇండియా, నేపాల్ మరియు భూటాన్ దేశాల్లోని మర్చంట్ వ్యవస్థాపనలలో ఏదేని దేశీయ లావాదేవీ కోసం విదేశీ మారక ద్రవ్యములో చెల్లింపు కొరకు కార్డు చెల్లుబాటు కాదు. కార్డుపై కనబరచబడియున్న నెల యొక్క చివరి తేదీ వరకూ కార్డు చెల్లుబాటులో ఉంటుంది. ఒక లావాదేవీ జరిగిన మీదట, కార్డుతో అనుసంధానం చేయబడిన ప్రాథమిక ఖాతా అప్పటికప్పుడే ఆర్‌బిఎల్ బ్యాంక్ చే డెబిట్ చేయబడుతుంది.

## పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబర్ (వ్యక్తిగత గుర్తింపు సంఖ్య):

కార్డును ఉపయోగించుకోవడానికి కార్డుదారుకు వీలు కలగడానికి గాను, అందుబాటులోని ఏవైనా మార్గాల ద్వారా కస్టమరు స్వయంగా డెబిట్ కార్డు PIN ను జనరేట్ చేసుకోవచ్చు. PIN జారీ చేయునప్పుడు ఆర్‌బిఎల్ బ్యాంక్, అది కార్డుదారుకు తప్ప మరెవ్వరికీ వెల్లడి చేయకుండే విధంగా సాధ్యమైనంత మేరకు అత్యంత శ్రద్ధ మరియు జాగ్రత్త తీసుకుంటుంది. PIN సెట్ చేసుకునే పద్ధతి ప్రస్తుతానికి Mobank, నెట్ బ్యాంకింగ్, IVR మరియు SMS ద్వారా కస్టమరు యొక్క రిజిస్టర్డ్ మొబైల్ నంబరు నుండి మొదలు చేయు ప్రక్రియ ద్వారా చేయబడుతోంది. ఈ PIN ని తదనంతరము కార్డుదారు, తన స్వంత బాధ్యతపైన, ఏదైనా ఆర్‌బిఎల్ బ్యాంక్ ATM, MoBank, ఇంటర్నెట్ బ్యాంకింగ్, IVR వద్ద లేదా అతని రిజిస్టర్డ్ మొబైల్ నంబరు నుండి REPIN మెసేజ్ పంపించడం ద్వారా మార్చుకోవచ్చు. PIN యొక్క వాడకముతో కార్డు పనిచేయబడుతుందనీ మరియు అది ఖాతాకు ప్రాప్యతను అందిస్తుందనీ ఇందుమూలంగా కార్డుదారు తెలియజేస్తున్నారు, అంగీకరిస్తున్నారు మరియు భరోసా ఇస్తున్నారు. PIN యొక్క వాడకము, గోప్యత మరియు పరిరక్షణ కొరకు, అదేవిధంగా అట్టి PIN ఉపయోగించి చేసిన అన్ని ఆర్డర్లు మరియు ఖాతా లోనికి ఎంటర్ చేయబడిన సమాచార మార్పుల కొరకు కార్డుదారు తన సంపూర్ణ బాధ్యతను స్వీకరిస్తున్నారు. The కార్డుదారు ఏ రూపములోనూ PIN ని రికార్డు చేసుకోరు, తద్వారా ఒక తృతీయ పక్షానికి PIN తెలిసే విధంగా సానుకూలపరచరు. PIN చే అధీకృతపరచబడిన లావాదేవీలు మరియు సూచనలను చేపట్టడానికి కార్డుదారు ఆర్‌బిఎల్ బ్యాంక్ కు వ్యక్తీకృత అధికారమును మంజూరు చేస్తున్నారు మరియు దానిని రద్దు చేయబోరు. కార్డుదారు యొక్క PIN వెరిఫికేషన్ రూపములో కాకుండా మరో రూపములో కార్డుదారు నుండి పంపబడిన లేదా పంపినట్లుగా భావించబడిన లావాదేవీ సూచన యొక్క అధీకరణను వెరిఫై చేయడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ ఎటువంటి కర్తవ్యబాధ్యతనూ కలిగి ఉండదు. PIN యొక్క భద్రతను నిర్వహించుకోవడానికి గాను కార్డుదారు అన్ని వేళల్లోనూ సముచితమైనటువంటి చర్యలను తీసుకుంటూ ఉంటారు. ఇందులో పేర్కొనబడిన నిబంధనలు మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఎప్పటికప్పుడు సమయానుగుణంగా పేర్కొనబడే నిబంధనలకు లోబడి, కార్డు మరియు/లేదా PIN యొక్క అనుచితమైన/మోసపూరితమైన/అనధీకృతమైన/ నకిలీ/ దోషపూరిత వాడకము పట్ల కార్డుదారు ఆర్‌బిఎల్ బ్యాంక్ ను బాధ్యుల్ని చేయబోరు. కార్డు ఎవరైనా తృతీయ పక్షము చేతుల్లో పడిన కారణంగా లేదా PIN ఎవరైనా తృతీయ పక్షానికి తెలిసిన కారణంగా ఎవరైనా తృతీయ పక్షముచే కార్డు యొక్క ఏదేని వాడకము/దుర్వినియోగముతో అనుసంధానితమైన పర్యవసాలకు కూడా ఆర్‌బిఎల్ బ్యాంక్ బాధ్యత వహించదు. ఒకవేళ ఏవైనా తృతీయ పక్షాలు ఖాతాతో సహా సేవలకు ప్రాప్యతను పొందినచో, కార్డుదారు బాధ్యులుగా ఉంటారు మరియు తృతీయ పక్షాలచే అట్టి వాడకము/ దుర్వినియోగముతో ఉత్పన్నమయ్యే ఏదైనా నష్టబాధ్యత, ఖర్చులు లేదా నష్టాల ఆధారంగా లేదా అట్టి ప్రాప్యత మరియు వాడకము లేదా ఇతరత్రా వాటికి సంబంధించి ఆర్‌బిఎల్ బ్యాంక్ కు నష్టపరిహారం చెల్లిస్తారు.

## కార్డు యొక్క చెల్లుబాటు:

కార్డు యొక్క పైభాగం మీద కనబరచబడియున్న నెల / సంవత్సరం యొక్క చివరి తేదీ వరకూ కార్డు చెల్లుబాటులో ఉంటుంది. కార్డు యొక్క గడువు తీరిన మీదట దానిని ముక్కలుగా కత్తిరించివేయడం ద్వారా కార్డును నాశనం చేయడానికి కార్డుదారు అంగీకరిస్తున్నారు. కార్డు గడువు ముగిసిన మీదట దానిని నవీకరించే సర్వహక్కులను ఆర్‌బిఎల్ బ్యాంక్ కలిగి ఉంటుంది.

## పోగొట్టుకుపోయిన లేదా దొంగిలించబడిన కార్డులు:

ఒకవేళ కార్డు గనక పోగొట్టుకుపోతే లేదా దొంగిలించబడితే, కార్డుదారు స్థానిక పోలీసులకు ఫిర్యాదును దాఖలు చేయాలి మరియు దాని నకలును ఆర్‌బిఎల్ బ్యాంక్ కి పంపించాలి. కార్డుదారు ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క కస్టమర్ కేర్ సెంటర్లకు టెలిఫోన్ చేయడం ద్వారా లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క అతని బ్రాంచ్ కి వ్రాతపూర్వక సమాచారము ఇవ్వడం ద్వారా లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ కు స్వీకారయోగ్యమైనట్టి ఇతర రూపము ద్వారా కార్డు పోగొట్టుకుపోయిన విషయాన్ని రిపోర్టు చేయవచ్చు. మరింత తెలుసుకోవడానికి, దయచేసి ఈ URL క్లిక్ చేయండి: http://bitly.ws/suwH కస్టమర్ కేర్ యొక్క సంప్రదింపు వివరాలు ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ పైన ఇవ్వబడ్డాయి. తగినంతగా పరిశీలించి చూసుకున్న మీదట ఆర్‌బిఎల్ బ్యాంక్, కార్డును ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క పనిదినము నాడు పనివేళల సందర్భంగా హాట్‌లిస్ట్/బ్లాక్ చేస్తుంది. ఒకవేళ కార్డుదారు గనక విదేశాలలో అతని కార్డును పోగొట్టుకుంటే, అతను పై పద్ధతిని అనుసరించవచ్చు లేదా VISA/MASTERCARD గ్లోబల్ అత్యవసర సహాయతా హెల్ప్ లైన్ల ద్వారా పోగొట్టుకున్న విషయాన్ని నివేదించవచ్చు; అట్టి సేవలను ఉపయోగించుకున్నందుకు ఛార్జీలను కార్డుదారు భరించాల్సి ఉంటుంది. కార్డు యొక్క భద్రతకు కార్డుదారు బాధ్యత వహిస్తారు మరియు దానిని సురక్షితంగా ఉంచుకోవడానికి అవసరమైన అన్ని చర్యలనూ తీసుకుంటారు. కార్డు హాట్ లిస్ట్ చేయబడే వరకూ/ రద్దు చేయబడే వరకూ కార్డుపై విధించబడే అన్ని ఛార్జీలకూ కార్డుదారు బాధ్యులై ఉంటారు. తదుపరిగా, పైన కనబరచిన చర్యలతో సమ్మతి వహించనట్లుగా ఆర్‌బిఎల్ బ్యాంక్ నిర్ధారించిన పక్షములో, పోగొట్టుకుపోయిన లేదా దొంగిలించబడిన కార్డుపై ఆర్థికపరమైన నష్టబాధ్యత కార్డుదారుపైనే నిలిచి ఉంటుంది. ఒకసారి కార్డు పోగొట్టుకుపోయినట్లుగా, దొంగిలించబడినట్లుగా లేదా పాడైనట్లుగా రిపోర్టు చేయబడి, ఆ తదనంతరం అది దొరికినట్లయితే, దానిని సకాలములో సగానికి కత్తిరించి తిరిగి ఆర్‌బిఎల్ బ్యాంక్ కి వెనక్కి ఇవ్వాలని మరియు దాని దుర్వినియోగమును నివారించడానికి తగినంత శ్రద్ధ తీసుకోవాలనే వాస్తవాన్ని కార్డుదారు గుర్తిస్తారు.

## కార్డును తిరిగి అప్పగించుట/మార్పిడి:

కార్డుదారుకు జారీ చేయబడిన కార్డు ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క ఆస్తిగానే ఉంటుంది మరియు కోరిన మీదట దానిని తిరిగి ఆర్‌బిఎల్ బ్యాంక్ కు అప్పగించాల్సి ఉంటుంది. కార్డుదారుకు ఇక ఏమాత్రమూ సేవల అవసరము లేనప్పుడు, లేదా ఏదైనా కారణం చేత ఏది ఏమైనా ఆర్‌బిఎల్ బ్యాంక్ చే సేవలు ఉపసంహరించుకోబడిన పక్షములో, కార్డును రద్దు చేయడానికి గాను కార్డుదారు కార్డును ఆర్‌బిఎల్ బ్యాంక్ కి తిరిగి ఇచ్చివేస్తారు. ఆర్‌బిఎల్ బ్యాంక్ తన సంపూర్ణ విచక్షణ మేరకు, ఏదైనా పోగొట్టుకుపోయిన/ దొంగిలించబడిన కార్డు కొరకు కొత్త PIN తో పాటుగా కార్డుదారులకు ఒక మార్పిడి కార్డును జారీ చేయవచ్చు.

## ఎత్తివేత (రద్దు):

కార్డుదారు ఏ సమయములోనైనా కార్డును రెండు ముక్కలుగా ఐమూలగా కత్తిరించి లిఖితపూర్వక నోటీసుకు జతచేసి ఆర్‌బిఎల్ బ్యాంక్ కు ఇవ్వడం ద్వారా కార్డు కొనసాగుదలను ఆపివేయవచ్చు/రద్దు చేసుకోవచ్చు. లిఖితపూర్వక నోటీసును అందజేసి అది అందినట్లుగా ఆర్‌బిఎల్ బ్యాంక్ చే తెలియజేయబడేవరకూ అందుకు విధించబడే ఛార్జీలు అన్నింటికీ కార్డుదారు బాధ్యులుగా ఉంటారు. ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏ సమయములోనైనా నోటీసుతో కానీ లేదా నోటీసు ఇవ్వకుండా కానీ ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క సంపూర్ణ విచక్షణకు లోబడిన పరిస్థితులను బట్టి కార్డును రద్దు చేయవచ్చు.

## వాడకపు మార్గదర్శకాలు:

1. కార్డు సురక్షితమైన చోటులో ఉంచబడినట్లుగా, మరియు ఎట్టి పరిస్థితుల క్రిందనూ ఏది ఏమైనా కానీ ఎవరేని ఇతర వ్యక్తిచే కార్డు ఉపయోగించబడేందుకు అనుమతించనట్లుగా అన్ని వేళల్లోనూ కార్డుదారు చూసుకుంటారు. కార్డును అందుకున్న వెంటనే కార్డుదారు కార్డుపై సంతకం చేస్తారు. కార్డుదారు కార్డును మొదటి సారి ఉపయోగించిన తర్వాత PIN (ఒకవేళ ఆర్‌బిఎల్ బ్యాంక్ చే కేటాయించబడి ఉంటే) ని మార్చివేసి, కార్డు యొక్క సురక్షిత వాడకం కోసం ఒక భద్రతా చర్యగా మరొక PIN ఎంచుకోవాలి. ఆర్‌బిఎల్ బ్యాంక్ చే మంజూరు చేయబడిన సౌకర్యాలన్నింటికీ మరియు వాటికి సంబంధించిన ఛార్జీలకూ కార్డుదారు బాధ్యత వహిస్తారు మరియు కార్డు మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ తో జరిపే వ్యవహారాలన్నింటికీ సంబంధించి మంచి విశ్వాసముతో నడచుకుంటారు. కార్డుదారుకు ఇవ్వబడిన ఒక నోటీసుకు లోబడి కార్డుచే మద్దతు ఇవ్వబడే లావాదేవీల రకాలను మార్చడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ హక్కు కలిగి ఉంటుంది. ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఖాతా/ కార్డు నిర్వహణలో ఏదైనా పొరపాటు లేదా అపసవ్యత ఉన్నచో ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క కస్టమర్ కేర్ సెంటర్ల వద్ద కార్డుదారు వెంటనే ఆర్‌బిఎల్ బ్యాంక్ కి తెలియజేస్తారు.

2. కార్డుదారు డూ నాట్ కాల్ సర్వీసును యాక్టివేట్ చేసుకోవడం ద్వారా ఎటువంటి ప్రోత్సాహక ఆఫర్ సందేశాలు పంపించబడకుండా అడ్డుకోవచ్చు.
3. ఎప్పటికప్పుడు తెలియజేయబడే విధంగా సంబంధిత నియంత్రణాధికారులచే పేర్కొనబడినట్లుగా విదేశాల ఆన్‌లైన్ ఫారెక్స్ ట్రేడింగ్ తో సహా నిషేధించబడిన ఏదేని లేదా అన్ని లావాదేవీ కొరకు డెబిట్ కార్డును ఉపయోగించకూడదు. దీని అమలుకు సంబంధించి విస్తృతమైన మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాల్సిన బాధ్యత డెబిట్ కార్డు కలిగియున్న వ్యక్తిపై ఉంటుంది.

## అనధీకృత లావాదేవీల విషయములో నష్టబాధ్యత

ఒకవేళ కార్డు పోగొట్టుకుపోయినా లేదా దొంగిలించబడినా లేదా కార్డుపై ఏదైనా అనధీకృత లావాదేవీ జరిగిన పక్షములో, కార్డు సభ్యులు ఆ పోగొట్టుకుపోవడం/చోరీ గురించి వెంటనే ఆర్‌బిఎల్ బ్యాంక్ కి తెలియజేయాలి. కార్డుదారు ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క 24 గంటల కస్టమర్ కేర్ సెంటరుకు టెలిఫోన్ చేయడం ద్వారా లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క అతని బ్రాంచ్ కి వ్రాతపూర్వక సమాచారము ఇవ్వడం ద్వారా లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ కు స్వీకారయోగ్యమైనట్టి ఇతర రూపము ద్వారా కూడా కార్డు పోగొట్టుకుపోవడం/చోరీ గురించి ఆర్‌బిఎల్ బ్యాంక్ కి వెంటనే రిపోర్టు చేయాలి. ఈ విభాగం యొక్క నిబంధనల విస్తృతి వరకూ మరియు వాటికి అనుగుణంగా, అతను/ఆమె గనక అనధీకృత లావాదేవీ గురించి తక్షణమే ఆర్‌బిఎల్ బ్యాంక్ కు వ్రాతపూర్వకంగా తెలియజేసినచో మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ అభిప్రాయములో కార్డుదారు నిర్లక్ష్యము యొక్క తప్పు, మోసము లేదా కుట్రకు పాలడకుంటే ఒక అనధీకృత లావాదేవీ (ATM నగదు విత్‌డ్రాయల్ మరియు ఆన్‌లైన్ డెబిట్ కార్డు వాడకము తప్ప) కొరకు కార్డుదారు ఎటువంటి ఆర్థిక నష్టబాధ్యతనూ భరించరు. ఇందులో కలిగియున్న షరతులకు లోబడి మరియు మరియు ఈ క్రింది నియమనిబంధనలను నెరవేర్చినప్పుడు మాత్రమే కార్డుదారుకు సదరు ప్రయోజనము లభిస్తుంది:

1. ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఏర్పరచబడిన పద్ధతి ప్రకారము కార్డు పోగొట్టుకుపోయినట్లు/ దొంగిలించబడినట్లు కార్డుదారుచే రిపోర్టు చేయబడినట్లయితే, మరియు కార్డుదారు అట్టి పోగొట్టుకుపోయిన/ దొంగిలించబడిన విషయాన్ని రిపోర్టు చేసిన FIR కాపీని ఆర్‌బిఎల్ బ్యాంక్ కు సమర్పించిన మీదట; ఒకవేళ సదరు అనధీకృత లావాదేవీ (లు) అట్టి కార్డు పోగొట్టుకుపోయిన/ దొంగిలించబడినట్లు ఆర్‌బిఎల్ బ్యాంక్ కు రిపోర్టు చేయడానికి 15 రోజుల కాలవ్యవధికి ముందు నిర్వహించబడి ఉంటే;
2. ఒకవేళ కార్డుదారు గనక అట్టి కార్డు పోగొట్టుకుపోయిన/ దొంగిలించబడినట్లు రిపోర్టు చేయడానికి ముందు 3 నెలల లోపున కార్డును ఉపయోగించి కనీసం ఒక్క కొనుగోలు లావాదేవీని చేసి ఉంటే; మరియు
3. ఒకవేళ కార్డుదారు గనక తన మొబైల్ నంబరును మొబైల్ బ్యాంకింగ్ మరియు లావాదేవీ ఎస్.ఎం.ఎస్ సౌకర్యం కోసం ఆర్‌బిఎల్ బ్యాంకుతో రిజిస్టర్ చేసుకొని ఉంటే.

అయినప్పటికీ, ఆర్‌బిఎల్ బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు, కార్డుదారుకు బీమా వర్తింపు యొక్క సదరు ప్రయోజనాన్ని పూర్తిగా నిరాకరించవచ్చు లేదా అట్టి విచారణ/ దర్యాప్తు జరిపిన మీదట చేసినట్టి అదనపు ఖర్చులను విధించవచ్చు:

1. ఒకవేళ ఆర్‌బిఎల్ బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు, అందుబాటులోని సాక్ష్యాధారాల (కార్డుదారుచే అందించబడిన మరియు/ లేదా ఇతరత్రా పొందబడిన) ఆధారంగా ఖాతా లేదా కార్డు నిర్వహణలో (కార్డు లేదా ఖాతా లేదా PIN ను పరిరక్షించడం, మరియు నష్టాన్ని లేదా అనధీకృత లావాదేవీలను రిపోర్టు చేయడంతో సహా) కార్డుదారు స్థూలంగా నిర్లక్ష్యం వహించారని లేదా మోసపూరితంగా వ్యవహరించారని నిశ్చయించినట్లయితే మరియు/ లేదా
2. ఒకవేళ ఆర్‌బిఎల్ బ్యాంక్, తన స్వంత అభిప్రాయం మేరకు, ఆ అనధీకృత లావాదేవీలు మరియు/ లేదా మర్చంట్ రకాలతో సహా తదుపరి దర్యాప్తులు అవసరమని నిర్ధారించిన పక్షములో; మరియు/ లేదా
3. కార్డుదారు యొక్క మునుపటి ఖాతా చరిత్ర గనక అసంతృప్తికరంగా ఉంటే.

కార్డులపై బీమా వర్తింపు ఏదైనా దుర్వినియోగమైన/అనధీకృతమైన లావాదేవీకి మాత్రమే ఇవ్వబడుతుంది. ఒకవేళ ఒక మోసపూరిత లావాదేవీ ఋజువైన పక్షములో, కార్డు వేరియంటుపై సక్రియం చేయబడిన బీమా వర్తింపు పరిమితి యొక్క విస్తృతి మేరకు ఉంటుంది మరియు సదరు తృతీయ పక్ష బీమాదారుచే చెల్లించబడుతుంది.

## ఒక కస్టమరు యొక్క పరిమిత నష్టబాధ్యత:

(a) ఒక కస్టమరు యొక్క శూన్య నష్టబాధ్యత

1. శూన్య నష్టబాధ్యతకు ఒక కస్టమరుకు అర్హతావకాశము ఈ క్రింది సందర్భాలలో జరిగిన అనధీకృత లావాదేవీ విషయంలో మాత్రమే ఉత్పన్నమవుతుంది:
   i. బ్యాంక్ వైపు నుండి దోహదాత్మక మోసము/నిర్లక్ష్యము/లోపము (కస్టమరు లావాదేవీ గురించి రిపోర్టు చేశారా లేదా అనేదానితో సంబంధం లేకుండా).
   ii. లోపము బ్యాంకుతో గానీ లేదా కస్టమరుతో గానీ లేకుండా వ్యవస్థలో ఎక్కడో ఒక చోట లోపం ఉన్నప్పుడు, మరియు కస్టమరు అనధీకృత లావాదేవీ గురించి బ్యాంకు నుండి కమ్యూనికేషన్ అందుకున్న తర్వాత మూడు పనిదినముల లోగా ఆ విషయాన్ని బ్యాంకుకు తెలియజేసినట్టి తృతీయ పక్షపు ఉల్లంఘన.

(b) కస్టమరు యొక్క పరిమిత నష్టబాధ్యత

2. ఈ క్రింది ఉదంతాలలో అనధీకృత లావాదేవీల కారణంగా సంభవించే నష్టాలకు కస్టమరు బాధ్యత వహిస్తారు.

i. కస్టమరు వైపు నుండి జరిగిన నిర్లక్ష్యం కారణంగా నష్టం జరిగిన ఉదంతాలలో, అంటే అతను పేమెంట్ క్రెడెన్షియల్స్ పంచుకోవడం వంటిది జరిగిన చోట, అతను అనధీకృత లావాదేవీ గురించి బ్యాంకుకు రిపోర్టు చేసేవరకూ జరిగిన మొత్తం నష్టాన్ని కస్టమరు పూర్తిగా భరించాల్సి ఉంటుంది. అనధీకృత లావాదేవీని రిపోర్టు చేసిన తర్వాత జరిగిన ఏదైనా నష్టమును బ్యాంకు భరిస్తుంది.

ii. అనధీకృత ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీ కొరకు బాధ్యత బ్యాంకుతో గానీ లేదా కస్టమరుతో గానీ లేకుండా వ్యవస్థలో ఎక్కడో ఒక చోట తప్పిదం ఉండి మరియు కస్టమర్ వైపు నుండి అట్టి లావాదేవీ గురించి బ్యాంకుకు తెలియజేయుటలో ఆలస్యము (బ్యాంకు నుండి కమ్యూనికేషన్ అందుకున్న తర్వాత నాలుగు నుండి ఏడు పనిదినముల పాటు) జరిగిన పక్షములో, ఒక్కో లావాదేవీ గురించి కస్టమరు యొక్క నష్టబాధ్యత ఆ లావాదేవీ యొక్క విలువకు లేదా పట్టిక 1లో కనబరచిన మొత్తానికి, ఏది తక్కువైతే దానికి పరిమితమై ఉంటుంది.

| పట్టిక 1 | |
|---|---|
| పేరాగ్రాఫ్ 7 (ii) క్రింద ఒక కస్టమరు యొక్క గరిష్ట నష్టబాధ్యత | |
| ఖాతా యొక్క రకము | గరిష్ట నష్టబాధ్యత (₹) |
| • BSBD ఖాతాలు | 5000 |
| • అన్ని ఇతర SB ఖాతాలు<br>• ప్రీ-పెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్లు మరియు గిఫ్ట్ కార్డులు<br>• MSME ల యొక్క కరెంట్/క్యాష్ క్రెడిట్/ఓవర్ డ్రాఫ్ట్ ఖాతాలు<br>• వార్షిక సగటు నిల్వమొత్తం (మోసం ఘటన జరగడానికి మునుపు 365 రోజులలో)/రు. 25 లక్షల వరకూ పరిమితితో వ్యక్తుల యొక్క కరెంట్ ఖాతాలు/క్యాష్ క్రెడిట్/ఓవర్ డ్రాఫ్ట్ ఖాతాలు<br>• రు.5 లక్షల వరకూ పరిమితితో ఉన్న క్రెడిట్ కార్డులు | 10000 |
| • ఇతర కరెంట్/క్యాష్ క్రెడిట్/ఓవర్ డ్రాఫ్ట్ ఖాతాలు<br>• రు.5 లక్షలకు పైన పరిమితి ఉన్న క్రెడిట్ కార్డులు | 25000 |

తదుపరిగా, రిపోర్టు చేయడంలో ఆలస్యం గనక ఏడు పనిదినములకు మించితే, కస్టమర్ నష్టబాధ్యత బ్యాంకు యొక్క బోర్డు ఆమోదిత పాలసీ ప్రకారము నిర్ణయించబడుతుంది.

8. తృతీయ పక్ష ఉల్లంఘనలలో కస్టమరు యొక్క మొత్తం మీద నష్టబాధ్యత, పైన పేరాగ్రాఫ్ 6 (ii) మరియు పేరాగ్రాఫ్ 7 (ii) లలో వివరించబడిన విధంగా, లోపము బ్యాకుతో కానీ లేదా కస్టమరుతో కానీ లేకుండా, వ్యవస్థలో ఎక్కడో లోపం కారణంగా కలిగినవి పట్టిక 2లో క్రోడీకరణ చేయబడ్డాయి:

| పట్టిక 2 | |
|---|---|
| కస్టమరు యొక్క నష్టబాధ్యత సారాంశము | |
| కమ్యూనికేషన్ అందుకోబడిన తేదీ నుండి మోసపూరిత లావాదేవీని రిపోర్టు చేయడానికి తీసుకున్న సమయము | కస్టమరు యొక్క నష్టబాధ్యత (₹) |
| 3 పని దినముల లోపున | శూన్య నష్టబాధ్యత |
| 4 నుండి 7 పని దినముల లోపున | లావాదేవీ విలువ లేదా పట్టిక 1లో కనబరచిన మొత్తము, ఏది తక్కువైతే అది. |
| 7 పని దినములకు మించి | బ్యాంక్ యొక్క బోర్డు ఆమోదిత పాలసీ ప్రకారము |

పట్టిక 2లో కనబరచబడిన పని దినముల సంఖ్య, కమ్యూనికేషన్ అందుకోబడిన తేదీని మినహాయిస్తూ కస్టమరు యొక్క హోమ్ బ్రాంచ్ యొక్క వర్కింగ్ షెడ్యూలు ప్రకారము పని దినముల సంఖ్య లెక్కించబడుతుంది. మరింత సమాచారం కోసం, దయచేసి ఈ URL క్లిక్ చేయండి: http://bitly.ws/svVU

## ప్రొమోషన్ సంబంధిత ఆఫర్లు:

తృతీయ పక్షాల నుండి ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క కస్టమర్లకు అందజూపబడే ఆఫర్లు/ ఉత్పత్తులు/ సేవలను ఆర్‌బిఎల్ బ్యాంక్ ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ పైన డిస్ప్లే చేస్తుంది మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ ఈ ఆఫర్లు/ ఉత్పత్తులు/ సేవలలో దేనినీ అందించదు. ఆర్‌బిఎల్ బ్యాంక్ సదరు తృతీయ పక్షాల యొక్క అదే విధంగా వారి పట్ల కస్టమర్ల యొక్క వ్యక్తీకృత లేదా విధింపు ఏజెంటుగా వ్యవహరించదు. తృతీయ పక్షాలచే అందజూపబడే ఆఫర్లు/ ఉత్పత్తులు/ సేవలకు సంబంధించి ఆర్‌బిఎల్ బ్యాంక్ గ్యారంటీ ఇవ్వడం కానీ లేదా ఎటువంటి విజ్ఞప్తి

చేయడం కానీ చేయడం లేదు.  సదరు ఆఫర్లు/ ఉత్పత్తులు/ సేవల కొరకు ఏదైనా కంపెనీ/ తృతీయ పక్షము, దాని ఏజెంట్లు లేదా ప్రతినిధులచే అందించబడే సేవలు/ అమ్మకం/ నాణ్యత/ ఫీచర్లలో ఏదేని లోపము లేదా తగినంతగా ఉండకపోవడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏ తీరులోనూ ఏది ఏమైనా కానీ జవాబుదారీగా ఉండదు లేదా బాధ్యత వహించదు. ఆఫర్ కారణంగా కస్టమరు అతను/ఆమె అనుభవించే ఏవేని చర్యలు, క్లెయిములు, డిమాండ్లు, నష్టాలు, దెబ్బలు, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల కొరకు ఆర్‌బిఎల్ బ్యాంక్ ని జవాబుదారీ లేదా బాధ్యులుగా చేయకుండా ఉండేందుకు కస్టమరు ఇందుమూలముగా అంగీకరిస్తున్నారు. తృతీయ పక్షపు వెబ్‌సైట్ యొక్క వైఫల్యము లేదా ఆటంకము జరిగిన పక్షములో లేదా తృతీయ పక్షపు వెబ్‌సైట్ యొక్క మీ ప్రాప్యతకు, ప్రాప్యత చేసుకోవడానికి అశక్తతకు లేదా వాడకానికి సంబంధించి మీకు కలిగే ఏదేని నష్టము, దెబ్బ, వ్యయము మొదలగు వాటి కొరకు ఆర్‌బిఎల్ బ్యాంక్ బాధ్యత వహించదు. ఏవైనా ప్రశ్నలు, ఫిర్యాదులు, సమస్యలు మరియు/ లేదా ఫీడ్‌బ్యాక్ కోసం, నేరుగా తృతీయ పక్షాలతో మాత్రమే వ్యవహరించాల్సి ఉంటుంది. ఈ ఆఫర్లు/ ప్రోడక్టులు/ సేవలు ఇతర వేదికల మీద కూడా లభించవచ్చు. అటువంటి ఆఫర్లు/ ప్రోడక్టులు/ సేవలను పొందడానికి కస్టమర్ యొక్క భాగస్వామ్యం సంపూర్ణంగా స్వచ్ఛందము.

## బహుళ ఖాతాలు:

ఒకవేళ తాను ఆర్‌బిఎల్ బ్యాంకుతో బహుళ ఖాతాలను కలిగియున్న పక్షములో, కార్డు సౌకర్యమును కలిగి ఉండాల్సిన ఖాతాల సంఖ్యను ఆర్‌బిఎల్ బ్యాంక్ నిర్ణయిస్తుందని కార్డుదారు అంగీకరిస్తున్నారు. అనేక ఖాతాలకు అనుసంధానించబడిన కార్డుల విషయములో, కార్డుతో షేర్డ్ నెట్‌వర్క్ ATM లపై చేయబడిన అన్ని లావాదేవీలు మరియు POS టెర్మినల్ లావాదేవీలు అన్నియునూ ప్రాథమిక ఖాతాపై మాత్రమే అమలు అవుతాయి. ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క ఎటిఎం విషయములోనైతే, డబ్బు ఏ ఖాతా నుండి డెబిట్ కావాలో ఎంచుకోవడానికి కస్టమరుకు ఆప్షన్ ఉంటుంది.  కార్డు యొక్క వాడకము ద్వారా వస్తువులు లేదా సేవల కొనుగోళ్ళు, నగదు, ఫీజులు, ఛార్జీలు మరియు చెల్లించదగిన చెల్లింపులు అన్నింటి విలువ కొరకు ఆర్‌బిఎల్ బ్యాంక్, కార్డులకు అనుసంధానించబడిన ఖాతాలకు డెబిట్ చేస్తుంది. లావాదేవీలు అన్నియునూ, కార్డుకు అనుసంధానం చేయబడి ఉన్న ఖాతా (ల) ఖాతా స్టేట్‌మెంట్లలో చూపించబడతాయి.

## స్టేట్‌మెంట్లు మరియు రికార్డులు:

ఆర్‌బిఎల్ బ్యాంక్ కస్టమర్ కేర్ సెంటరుకు కాల్ చేసి కార్డుదారు అతని లావాదేవీల యొక్క మాటపూర్వక లేదా లిఖితపూర్వక చరిత్రను పొందవచ్చు. కార్డుదారు ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క ఇంటర్నెట్ బ్యాంకింగ్ లో లభించే ఆన్‌లైన్ ఖాతా స్టేట్‌మెంట్ నుండి లావాదేవీ రికార్డులను మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ ATM పైన జరిపిన చివరి 10 లావాదేవీలను కూడా సరిచూసుకోవచ్చు. కార్డుదారుకు అందుబాటు చేయబడినట్టి ఏదేని ఖాతా స్టేట్‌మెంటుపై

ఖాతా యొక్క లావాదేవీలు/ వివరాలలో ఏవైనా అవకతవకలు లేదా వ్యత్యాసాలు ఉన్న పక్షములో కార్డుదారు 15 రోజుల లోపున లిఖితపూర్వకంగా ఆర్‌బిఎల్ బ్యాంక్ కి తెలియజేస్తారు. అందుకు విరుద్ధంగా ఒకవేళ 15 రోజుల లోపున ఆర్‌బిఎల్ బ్యాంక్ గనక ఎటువంటి సమాచారమునూ అందుకోకుంటే, ఖాతా స్టేట్‌మెంటు మరియు లావాదేవీలు సరిగ్గా ఉన్నాయని ఆర్‌బిఎల్ బ్యాంక్ భావించవచ్చు. కార్డుదారు యొక్క ప్రయోజనాలను చూసుకోవడానికి గాను, ఆర్‌బిఎల్ బ్యాంక్, తన స్వంత విచక్షణతో, తన ATM వద్ద ATM లావాదేవీ కొరకు కార్డు సౌకర్యాలను ఉపయోగిస్తుండగా ఎవరైనా వ్యక్తి చేసుకునే ప్రాప్యతను లేదా ఉనికిని, ఆర్‌బిఎల్ బ్యాంక్ చే నిర్వహించబడే రికార్డులు అన్నింటినీ ఎలక్ట్రానిక్స్ లేదా డాక్యుమెంటరీ రూపములో, కార్డుదారు యొక్క సూచనలను మరియు అట్టి ఇతర వివరాలను (చేసిన లేదా అందుకున్న చెల్లింపులతో సహా వాటికే పరిమితం కాకుండా) షరతులకు సంబంధించి కెమెరా లేదా వీడియోటేపుపై రికార్డు చేయవచ్చు, మరియు పైన చెప్పబడినట్లుగా కెమెరా/ వీడియో రికార్డింగులు అన్నియునూ  కార్డుదారుపై చేయబడతాయి, అట్టి సూచనలు మరియు అట్టి వివరాల యొక్క అంతిమ నిరూపణలుగా భావించబడతాయి.

## ఎటిఎం వాడకము:

రహస్యంగా ఉంచుకున్న PIN నంబర్ యొక్క సహాయముతో కార్డును అన్ని ఎటిఎం స్థానాల వద్దనూ ఉపయోగించుకోవచ్చు. PIN ఉపయోగించి నిర్వహించబడిన లావాదేవీలు అన్నియునూ కార్డుదారు యొక్క జవాబుదారీ అయి ఉంటాయి. ఖాతా (ల) లో క్రెడిట్ బ్యాలన్స్ తో సంబంధం లేకుండా ఆర్‌బిఎల్ బ్యాంక్ చే నిశ్చయించబడినట్లుగా ఒక రోజుకు ఒక్కో లావాదేవీకి కొంత నిర్దిష్ట నగదు మొత్తమును మాత్రమే విత్‌డ్రా చేసుకోవడానికి అనుమతించబడతానని కార్డుదారు అంగీకరిస్తున్నారు. ఈ మొత్తము ఎప్పటికప్పుడు ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ పైన ప్రకటించబడుతుంది. ఈ పరిమితిని అతిక్రమించడానికి చేసే ఏదేని ప్రయత్నము కార్డు సౌకర్యము యొక్క ఉపసంహరణకు దారితీయగలదు. కార్డుదారు ఒక ATM ద్వారా ఒక లావాదేవీని పూర్తి చేసినప్పుడు, అతను ప్రింట్ చేయబడిన లావాదేవీ రికార్డును అనగా., లావాదేవీ స్లిప్పు/ ATM రశీదును అందుకోవడానికి ఎంచుకోవచ్చు. కార్డుదారు తన కార్డును ఉపయోగించినప్పుడు అందుబాటులో ఉన్న నిధుల మొత్తము ఈ ఎటిఎం రశీదు పైన చూపించబడుతుంది. ఎటిఎం చేత ఉత్పన్నం చేయబడిన లావాదేవీల యొక్క రికార్డును తనతో ఉంచుకోవలసిందిగా కార్డుదారుకు సలహా ఇవ్వబడుతోంది. ఖాతాలో తగినంత నిల్వ మొత్తము లేనిదే కార్డును ఉపయోగించి విత్‌డ్రా చేసుకునే ప్రయత్నం చేయకుండా ఉండేందుకు కార్డుదారు అంగీకరిస్తున్నారు. తగినంతగా ఖాతా నిల్వమొత్తాలను నిర్వహించుకునేలా చూసుకోవడమనేది సంపూర్ణంగా కార్డుదారు పైననే ఉంటుంది.

ఆర్‌బిఎల్ బ్యాంక్ యేతర ATM లావాదేవీల గరిష్ట సంఖ్య నెలకు 50 లావాదేవీలుగా ఉంటుంది, ఆ తదనంతరం ఆర్‌బిఎల్ బ్యాంక్ యేతర ATM లావాదేవీల కొరకు కార్డు బ్లాక్ చేయబడుతుంది మరియు ఈ పరిమిత వాడకము మరుసటి నెలలో భర్తీ చేయబడుతుంది. కస్టమరు తన కార్డును ఆర్‌బిఎల్ బ్యాంక్ ఎటిఎం పైన మరియు ఆన్‌లైన్, పిఓఎస్ మరియు స్పర్శరహిత లావాదేవీల కొరకు ఉపయోగించడం కొనసాగించవచ్చు. సహాయత కోసం కస్టమరు సమీప బ్రాంచీని సందర్శించవచ్చు లేదా 022 61156300 నంబరుకు కాల్ చేయవచ్చు.

ఎప్పటికప్పుడు సమయానుగుణంగా జారీ చేయబడిన అంతర్గత పాలసీలు మరియు నిబంధనాయుత మార్గదర్శకాల ఆధారంగా ఎప్పటికప్పుడు ఆర్‌బిఎల్ బ్యాంక్-యేతర ATM లావాదేవీపై అనుమతించబడిన లావాదేవీల సంఖ్యను మార్చడానికి, సవరించడానికి, ఆధునీకరించడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ హక్కును కలిగి ఉంటుంది.

ఈ షరతులు మరియు నిబంధనలు ఇంకా ఏది ఎలా కలిగి ఉన్నప్పటికిన్నీ, ఏదేని అనుమానిత లేదా మోసపూరిత చర్య కనుక్కోబడిన పక్షములో, ఆర్‌బిఎల్ బ్యాంక్ తన సంపూర్ణ విచక్షణ మేరకు అట్టి కస్టమర్లు/కార్డుదారులచే వాడకమును బ్లాక్ చేయవచ్చు లేదా అట్టి లావాదేవీలు మరియు కార్డు వాడకమును రద్దు చేయవచ్చు లేదా బ్లాక్ చేయవచ్చు.

## మర్చంట్ లొకేషన్ వాడకము:

ఇండియాలోని మర్చంట్ వ్యవస్థాపనలన్నింటి వద్ద దేశీయ లావాదేవీలు మరియు విదేశాలలో VISA/MASTERCARD లోగోలను ప్రదర్శించే వ్యవస్థాపనల వద్ద అంతర్జాతీయ లావాదేవీల (ఒక అంతర్జాతీయ కార్డు విషయములో) కొరకు మరియు/లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ చే గుర్తించబడినట్టి ఇతర ఏజెన్సీలు మరియు ఒక POS టెర్మినల్ కలిగియున్న వ్యవస్థాపనల్లో కార్డు స్వీకరించదగినదిగా ఉంటుంది. POS టెర్మినల్ నుండి ఎలక్ట్రానిక్ గా ప్రింట్ చేయబడిన ఛార్జ్ స్లిప్/సేల్స్ స్లిప్ విషయములో, కార్డు కేవలం ఎలక్ట్రానిక్ వాడకము కొరకు మాత్రమే అయి ఉంటుంది. ఒక మర్చంట్ వ్యవస్థాపన వద్ద కార్డును ఉపయోగించినప్పుడు కార్డుదారు సేల్స్ స్లిప్ మీద సంతకం చేయాల్సి ఉంటుంది (PIN ఆధారిత లావాదేవీ కానిచో) మరియు తన కాపీని వద్ద ఉంచుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు ఒక అదనపు ఛార్జీతో సేల్స్ స్లిప్పు యొక్క కాపీలను పొందుపరచవచ్చు. కార్డుదారుచే స్వయంగా సంతకం చేయబడని ఏదైనా సేల్స్ స్లిప్పు, ఐతే కార్డుదారుచే అధీకృతపరచబడినదిగా నిరూపించగలది అతని స్వంత బాధ్యత అయి ఉంటుంది. కార్డుదారు యొక్క సంతకం సహాయముతో లేదా మర్చంట్ స్థానాల వద్ద నెలకొల్పబడిన POS టెర్మినల్స్ వద్ద PIN సహాయముతో POS టెర్మినల్ యొక్క పనివిధానంపై ఆధారపడి కార్డు పనిచేయగలిగి ఉంటుంది. కార్డుదారు, వస్తువులు మరియు సేవలతో సహా ఐతే వాటికే పరిమితం కాకుండా

మర్చంట్ తో కలిగి ఉండగల ఏవేని వ్యవహారాలకు బ్యాంకు బాధ్యతను స్వీకరించదు. ఏదైనా మర్చంట్ వ్యవస్థాపనకు సంబంధించి కార్డుదారుకు ఏవైనా ఫిర్యాదులు ఉన్న పక్షములో, కార్డుదారు మర్చంట్ వ్యవస్థాపనతో కూర్చొని వ్యవహారాన్ని పరిష్కరించుకోవాలి మరియు అలా చేయుటలో వైఫల్యము అతడిని ఆర్‌బిఎల్ బ్యాంక్ పట్ల ఏవేని కర్తవ్యబాధ్యతల నుండి విముక్తుణ్ణి చేయదు. అయినప్పటికీ, కార్డుదారు ఈ ఫిర్యాదు గురించి వెంటనే ఆర్‌బిఎల్ బ్యాంక్ కు తెలియజేయాల్సి ఉంటుంది. ఏదైనా మర్చంట్ వ్యవస్థాపన విధించిన ఏదేని సర్-ఛార్జీ కొరకు మరియు లావాదేవీ మొత్తముతో కార్డుతో అనుసంధానించబడిన ఖాతాకు డెబిట్ చేసినందుకు గాను ఆర్‌బిఎల్ బ్యాంక్ ఎటువంటి బాధ్యతనూ స్వీకరించదు. చెల్లింపు కొరకు ఒక మర్చంట్ వ్యవస్థాపన నుండి ఆర్‌బిఎల్ బ్యాంక్ చే అందుకోబడిన ఏదైనా ఛార్జీ లేదా ఇతర చెల్లింపు అభ్యర్థన, కార్డు పోగొట్టుకున్న, చోరీ అయిన, లేదా మోసపూరితంగా దుర్వినియోగం చేయబడి ఉంటే తప్ప, అట్టి అభ్యర్థనపై రికార్డు చేయబడిన ఛార్జీ మర్చంట్ వ్యవస్థాపన వద్ద ఆ ఛార్జీ లేదా ఇతర అభ్యర్థన పట్ల ఆ మొత్తము కొరకు మరియు కార్డును ఉపయోగించి కార్డుదారు ద్వారా సరైన విధంగా చేయబడిందని అంతిమ ఋజువుగా ఉంటుంది, ఆ ఋజువు యొక్క భారము కార్డుదారు పైననే ఉంటుంది. ఒక కార్డుదారు గనక ఒక పొరపాటు కారణంగా లేదా మర్చండైజ్ వస్తువు తిరిగి పంపిన కారణంగా పూర్తి చేయబడిన లావాదేవీని రద్దు చేసుకోవాలని అనుకున్న పక్షములో, మర్చంట్ మునుపటి సేల్స్ స్లిప్పును రద్దు చేయాలి మరియు రద్దు చేయబడిన సేల్స్ స్లిప్పు యొక్క కాపీని కార్డుదారు తనవద్ద ఉంచుకోవాలి. అట్టి లావాదేవీల కారణంగా డెబిట్స్ యొక్క తిరిగిపంపడం/రీఫండ్ జరిగిన పక్షములో, ఛార్జ్ స్లిప్/ సేల్స్ స్లిప్ ని అడిగినప్పుడు కార్డుదారు చూపించాల్సి ఉంటుంది.

## అంతర్జాతీయ వాడకము:

a) నేపాల్ మరియు భూటాన్ లో విదేశీ కరెన్సీ లావాదేవీల కొరకు కార్డు చెల్లుబాటు కాదు, అనగా, స్థానిక కరెన్సీలో లేదా భారతీయ రూపాయలలో కాని మరేదైనా కరెన్సీలో.

b) ఇండియా వెలుపల ఉన్న మర్చంట్‌లపై ప్రారంభించబడిన లావాదేవీ, ఆయా దేశాలలో అనుసరించబడే మార్గదర్శకాలపై ఆధారపడి PIN / అదనపు అధీకరణ లేకుండానే ప్రక్రియ జరుపబడవచ్చు.

c) అంతర్జాతీయ లావాదేవీల కొరకు, కార్డుదారు కచ్చితంగా భారతీయ రిజర్వు బ్యాంకు యొక్క విదేశీమారక ద్రవ్య నియంత్రణా నిబంధనలను అనుసరించి కార్డును ఉపయోగించాల్సి ఉంటుంది. వాటితో సమ్మతి వహించడంలో విఫలమైన పక్షములో, కార్డుదారు విదేశీమారక ద్రవ్య యాజమాన్య చట్టము 1999 క్రింద చర్యలకు బద్ధులై ఉంటారు మరియు బ్యాంక్ వైపు నుండి గానీ లేదా RBI వైపు నుండి గానీ కార్డు ఉంచుకోబడకుండా బహిష్కరించబడవచ్చు. కార్డుదారు తాను భారతీయ రిజర్వు బ్యాంకు యొక్క విదేశీమారక ద్రవ్య నియంత్రణా నిబంధనలను అనుసరించని కారణంగా ఉత్పన్నమయ్యే ఏదేని/అన్ని పర్యవసానాల పట్ల నష్టబాధ్యత వహిస్తారు మరియు బ్యాంకును హానిరహితంగా ఉంచుతారు.

d) RBI చే ఎప్పటికప్పుడు సమయానుగుణంగా జారీ చేయబడిన విదేశీమారకద్రవ్య అర్హతా ప్రాతిపదికను అధిగమించినందుకు విధించబడిన ఒక ఛార్జీని కార్డుదారు నిరాకరించడం వల్ల ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీ ఉత్పన్నమయ్యే నష్టము లేదా దెబ్బకు సంబంధించి బ్యాంకు ఏది ఏమైనా ఎటువంటి నష్టబాధ్యత క్రిందనూ ఉండదు మరియు నష్టబాధ్యత లేనట్లుగా భావించబడుతుంది.

e) విదేశీ పర్యటన సందర్భంగా డ్రా చేసుకున్న విదేశీమారక ద్రవ్యం మొత్తము అర్హతా ప్రాతిపదికను మించకుండా ఉంటే, RBI ఎప్పటికప్పుడు సమయానుగుణంగా పేర్కొనబడినట్లుగా విదేశీ మారకద్రవ్య అర్హతా ప్రాతిపదిక లోపున, విదేశాలకు వెళుతున్న కార్డుదారులు గౌరవప్రదమైన వ్యక్తిగత ఖర్చుల కొరకు కార్డును ఉపయోగించుకోవచ్చు. మార్పిడి యొక్క అర్హతావకాశము పర్యటనకు ముందే బ్యాంక్ యొక్క అధీకృత డీలర్ బ్రాంచీల నుండి నిర్ధారించబడవలసి ఉంటుంది. మార్పిడి నియమాల క్రింద మార్పిడి యొక్క విడుదల అనుమతించదగనిదిగా ఉన్నప్పుడు చెల్లింపులు పంపించడానికి కార్డును ఉపయోగించకూడదు.

f) నివాసితులు-కాని భారతీయులు అంతర్జాతీయంగా చెల్లుబాటయ్యే డెబిట్ కార్డును కలిగి ఉండవచ్చు, ఎప్పుడంటే, ఇండియాలో/విదేశాల్లో దాని వల్ల ఉత్పన్నమైన బకాయిలు అన్నీ బ్యాంకుతో ఉన్న NRE ఖాతాకు ఆవల తీర్చబడినప్పుడు మాత్రమే, లేదంటే వారికి ఒక దేశీయ డెబిట్ కార్డు మాత్రమే జారీ చేయబడుతుంది.

g) విదేశీ కరెన్సీ యొక్క విత్‌డ్రాయల్ కొరకు చేసే ప్రతీ లావాదేవీకి బ్యాంకుచే నిర్దిష్టపరచబడిన ఒక సర్వీస్ రుసుము ఉంటుందని కార్డుదారు అంగీకరిస్తున్నారు. సర్వీస్ రుసుము ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే మార్పుకు లోబడి ఉంటుంది.

h) విదేశీ కరెన్సీ లావాదేవీలు అన్నింటికీ ఉపయోగించబడే మారకపు రేటు VISA/ MasterCard/ Rupay చే నిర్ణయించబడుతుంది మరియు అందుకు కార్డుదారు కట్టుబడి ఉండాల్సి ఉంటుంది.

i) డెబిట్ కార్డుపై అంతర్జాతీయ వాడకము, అట్టి లావాదేవీల కొరకు ఎప్పటికప్పుడు సమయానుగుణంగా జారీ చేయబడే విస్తృత నిబంధనల యొక్క కట్టుబాటుకు లోబడి అందుబాటులో ఉంటుంది.

j) భారతీయ రిజర్వ్ బ్యాంక్ ("RBI") బృహత్ మార్గదర్శకాలు /సర్క్యులర్ RBI/ 2017-18/204 తేదీ జూన్19,2018 ప్రకారము, సరళీకృత రెమిటెన్స్ పథకం (LRS) క్రింద రెమిటెన్స్ చేయడానికి గాను నివాసిత వ్యక్తులు శాశ్వత ఖాతా నంబరు ("PAN") ఇవ్వడమనేది తప్పనిసరి. తదనుగుణంగా, పథకం క్రింద ప్రతీ రెమిటెన్స్ కొరకు నివాసిత వ్యక్తి (లావాదేవీ చేయు పక్షం) యొక్క PAN వివరాలు తప్పనిసరిగా అవసరమై ఉంటాయి. ఈ నిబంధనకు అనుగుణంగా, ఒకవేళ కస్టమరు గనక ఖాతా తెరచు సమయములో లేదా ఆ తదనంతరం అతని/ఆమె యొక్క PAN వివరాలను పొందుపరచుటలో విఫలమైనచో, డెబిట్ కార్డుపై అంతర్జాతీయ లావాదేవీలను బ్యాంకు అనుమతించదు.

k) లాటరీ టికెట్లు, నిషేధించబడిన పత్రికలు వంటి నిషేధిత వస్తువుల్ని కొనుగోలు చేయడానికి, స్వీప్‌స్టేక్‌లలో పాల్గొనడానికి, కాల్‌బ్యాక్ సేవల చెల్లింపులకు ఇంటర్నెట్ పైన లేదా ఇతరత్రా అంతర్జాతీయ డెబిట్ కార్డులను ఉపయోగించకూడదు మరియు /లేదా అట్టి వస్తువులు/కార్యకలాపాల కొరకు విదేశీ మారక ద్రవ్య ఉపసంహారణ అనుమతించబడదు.

l) ఒక ఆర్థిక సంవత్సరములో ఇండియా నుండి అన్ని వనరుల ద్వారా (డెబిట్ కార్డు నుండి సహా)కొనుగోలు చేయబడిన లేదా పంపించబడిన మొత్తం విదేశీ మారక ద్రవ్యము నివాసిత వ్యక్తులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ చే నిర్ధారించబడిన LRS పరిమితి లోపున ఉంటుంది. LRS క్రింద అనుమతించదగిన పరిమితికి మించి రెమిటెన్సులు చేసిన పక్షములో, అంతర్జాతీయ లావాదేవీల కొరకు కార్డును బ్లాక్ చేయడం, అదనపు నిధులను జప్తు చేసుకోవడం మొదలగునవి ఇమిడి ఉండే సముచితమైన చర్యలు తీసుకోవడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ కు అధికారం ఇవ్వబడి ఉంటుంది.

m) అన్ని డెబిట్ కార్డులకూ అంతర్జాతీయ ATM లావాదేవీపై విదేశీ కరెన్సీ మార్క్-అప్ రుసుము (ప్రభుత్వముచే విధించబడే రుసుములతో సహా) విధించబడుతుంది. ఉపయోగించబడిన మారకపు రేటు లావాదేవీ చేసే సమయములో అమలులో ఉండే VISA/మాస్టర్ కార్డ్ మారకపు రేటుగా ఉంటుంది. అంతర్జాతీయ ATM లావాదేవీలపై మరొక బ్యాంకుచే విధించబడే అదనపు ఛార్జీలను (ఏవైనా ఉంటే) కూడా కార్డు దారు భరించవలసి ఉంటుంది.

## నష్టబాధ్యత నుండి మినహాయింపు:

కార్డుదారుకు కార్డు సౌకర్యమును కలుగజేస్తున్న బ్యాంకును పరిగణనలోనికి తీసుకుంటూ, ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏ సమయములోనైనా ఏవైనా సరే చేయగల, స్థిరపరచగల, అనుభవించగల, లేదా కార్డుదారుకు సదరు సౌకర్యమును కలిగించిన పర్యవసానంగా ఉంచబడిన లేదా కార్డుదారు యొక్క సూచనలను తీసుకోవడంలో లేదా తిరస్కరించడంలో లేదా వదిలివేయడంలో ఆర్‌బిఎల్ బ్యాంక్ మంచి విశ్వాసముతో ప్రవర్తించిన కారణంగా మరియు ప్రత్యేకించి కార్డుదారు యొక్క నిర్లక్ష్యము, పొరపాటు లేదా అనుచిత ప్రవర్తన వల్ల, ఖాతా మరియు/లేదా మోసము లేదా నిజాయితీలేమికి సంబంధించి, ఏదేని లావాదేవీకి సంబంధించి కార్డుదారు లేదా అతని ఉద్యోగులు లేదా ఏజెంట్లచే షరతులు మరియు నిబంధనల యొక్క ఉల్లంఘన లేదా అతిక్రమణ కారణంగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉత్పన్నమైన అన్ని చర్యలు, క్లెయిములు, డిమాండ్లు, ఉత్తర్వులు, నష్టాలు, దెబ్బతినడం, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల నుండి మరియు వాటిపై ఆర్‌బిఎల్ బ్యాంక్ మరియు/ లేదా దాని ఉద్యోగులను నష్టబాధ్యత లేకుండా హానిరహితంగా ఉంచేందుకు కార్డుదారు ఇందుమూలముగా అంగీకరిస్తున్నారు. RBI యొక్క విదేశీమారక ద్రవ్య నియంత్రణ నిబంధనల పట్ల కార్డుదారు సమ్మతి వహించకపోవడం, విదేశీమారక ద్రవ్య యాజమాన్య చట్టము (FEMA) మరియు దాని క్రింద చేయబడిన నియమాలు మరియు నిబంధనలు

మరియు/లేదా కార్డుదారుచే ఏదేని ఇతర చట్టము/ప్రాధికారము యొక్క అతిక్రమణ కారణంగా ఉత్పన్నమయ్యే ఏవేని మరియు అన్ని పర్యవసానాల నుండి ఆర్‌బిఎల్ బ్యాంకును నష్టబాధ్యత లేకుండా హానిరహితంగా ఉంచుతారు. కొరియర్ చే లేదా తరలింపులో కార్డు/PIN తారుమారు జరిగిన కారణంగా జరిగిన ఏదేని నష్టముపై కూడా కార్డుదారు ఆర్‌బిఎల్ బ్యాంకును పూర్తిగా నష్టబాధ్యత లేకుండా ఉంచుతారు. ముందుకు వెళ్ళడానికి ఎటువంటి పక్షపాతము లేకుండా, ఈ క్రింది వాటి వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగిన ఏదైనా కోల్పోత లేదా నష్టము పట్ల ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏది ఏమైనా కార్డుదారుకు ఎటువంటి నష్టబాధ్యత క్రిందనూ ఉండదు:

- సరఫరా చేయబడిన వస్తువులు లేదా సేవల నాణ్యతలో ఏదైనా లోపము.
- ఒక కార్డును స్వీకరించమని ఒప్పించడానికి ఎవరైనా వ్యక్తి యొక్క తిరస్కరణ
- ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క నియంత్రణలో లేని ఏదైనా కంప్యూటర్ టెర్మినల్/ సిస్టమ్ సరిగా పనిచేయకుండుట
- ఒక కార్డుదారు కాకుండా ఇతరులచే లావాదేవీ సూచనలను ప్రభావపరచుట.
- ఆర్‌బిఎల్ బ్యాంక్ ఆవరణము వద్ద ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క హోదా పొందిన ఉద్యోగులు కాకుండా మరెవరికైనా కార్డుదారు కార్డును అప్పగించుట.
- కార్డు పైన పైకి కనిపించేలా ముద్రించబడిన గడువు తేదీ ముగిసే ముందుగా కార్డును తిరిగి అప్పగించాల్సిందిగా కోరడానికి మరియు సమీకరించుకోవడానికి, అట్టి డిమాండ్ మరియు తిరిగి అప్పగింత ఆర్‌బిఎల్ బ్యాంక్ చే చేయబడినా మరియు/లేదా సమీకరించుకోబడినా ఆ హక్కును ఆర్‌బిఎల్ బ్యాంక్ ఉపయోగించుకొనుట.
- ఏదైనా కార్డును రద్దు చేయడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ తన హక్కును చెలాయించుట.
- కార్డును తిరిగి స్వాధీనం చేసుకోవడం వల్ల కార్డుదారు యొక్క పరపతి, గుణగణాలు మరియు ప్రతిష్టకు ఆరోపించబడిన ఏదైనా హాని మరియు/లేదా కార్డును తిరిగి అప్పగించడానికి ఏదైనా అభ్యర్థన లేదా దానిని స్వీకరించడానికి లేదా తీసుకోవడానికి మర్చంట్ వ్యవస్థాపన యొక్క తిరస్కరణ .
- చట్టముచే ఆవశ్యకమై ఉంటే తప్ప, ఆర్‌బిఎల్ బ్యాంక్ చే జతపరచబడిన ఏవేని వివరాలలో ఏదైనా తప్పు ప్రకటన, తప్పుతెలియజేత, పొరపాటు లేదా ఉపేక్ష, ఒకవేళ ఆర్‌బిఎల్ బ్యాంక్ మంచి విశ్వాసముతో విశ్వసించే/కార్డుదారు యొక్క సమర్థతను ప్రశ్నించే, లేదా కార్డుదారుచే అధీకృతపరచబడిన వ్యక్తిగా చెప్పుకునే ఎవరైనా వ్యక్తి కార్డుపై లావాదేవీ జరపడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏదైనా ప్రక్రియ, సమన్లు, ఉత్తర్వు, అత్యాదేశం, అమలు క్రమరాహిత్యం, తాత్కాలిక హక్కు విధింపు, సమాచారము లేదా నోటీసును అందుకున్నట్లయితే, ఆర్‌బిఎల్ బ్యాంక్ తన అభిప్రాయం మేరకు మరియు కార్డుదారుకు లేదా అట్టి వ్యక్తికి ఎటువంటి నష్టబాధ్యత లేకుండా, కార్డుదారు తన నిధుల్లో ఏదైనా కొంత భాగమును పొందడానికి అనుమతించడాన్ని తిరస్కరించవచ్చు, లేదా అట్టి నిధులను సముచితమైన అధికారికి చెల్లించవచ్చు మరియు వర్తించు చట్టముచే ఆవశ్యకమైనట్లుగా తదుపరి చర్యలు తీసుకోవచ్చు.

కార్డుదారు యొక్క ఖాతానుండి సహేతుకమైన సర్వీస్ ఛార్జీ మరియు కార్డుదారు యొక్క కార్డుతో ముడిపడి ఉన్న చట్టపరమైన చర్య కారణంగా సహేతుకమైన చట్టబద్ధ రుసుముతో సహా వాటికే పరిమితం కాకుండా తాను చేసే ఏవైనా ఖర్చులను తగ్గించుకోవడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ హక్కు కలిగి ఉంటుంది. కార్డును తిరిగి ఇవ్వాల్సిందిగా ఎవరైనా వ్యక్తిచే చేయబడిన ఏదైనా ప్రకటన లేదా దాని కలయికగా ఎవరైనా వ్యక్తిచే నిర్వర్తించబడిన ఏదేని చర్య; ఆర్‌బిఎల్ బ్యాంక్ గానీ లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ తరఫున పనిచేస్తున్న ఎవరైనా వ్యక్తి కానీ కార్డుదారు నుండి బాకీ పడి ఉన్న మొత్తాలను పరిష్కరణ చేయాల్సిందిగా ఒక డిమాండు లేదా క్లెయిము చేసిన పక్షములో, అట్టి డిమాండు లేదా క్లెయిము పరువు నష్టం కలిగించే చర్యగా గానీ లేదా కార్డుదారు పట్ల పక్షపాతంగా గానీ లేదా అతని గుణగణాలను కించపరచే చర్యగా గానీ ఏ తీరులోనూ ఉండదనీ కార్డుదారు అంగీకరిస్తున్నారు మరియు తెలియజేస్తున్నారు. ఏదేని యంత్ర సంబంధిత/యాంత్రిక దోషము/వైఫల్యమునకు ఆర్‌బిఎల్ బ్యాంక్ ను బాధ్యుల్ని చేయనని కార్డుదారు అంగీకరిస్తున్నారు. అయినప్పటికీ, ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క ప్రత్యక్ష నియంత్రణ లోపున జరిగిన ఒక సాంకేతిక లోపము/వైఫల్యము కారణంగా కార్డుదారుకు జరిగిన ప్రత్యక్ష నష్టాలు అన్నింటికీ ఆర్‌బిఎల్ బ్యాంక్ నష్టబాధ్యత వహిస్తుంది. అయినప్పటికీ, చెల్లింపు వ్యవస్థలో ఒక సాంకేతిక ఆటంకము ఒకవేళ దానిని కార్డుదారు ఉపకరణము యొక్క డిస్‌ప్లే పైన ఒక సందేశం ద్వారా చూసినచో లేదా ఇతరత్రా తెలిసినచో/తెలియబరచినచో ఆ కారణంగా జరిగిన ఏదైనా నష్టానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ బాధ్యత వహించబోదు. లావాదేవీ అమలు కాకపోవడం లేదా అమలులో లోపము ఉన్న ఉదంతాలలో ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క నష్టబాధ్యత, ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క పాలసీలు మరియు వర్తించు చట్టాలకు లోబడి లావాదేవీ యొక్క అసలు విలువ మరియు దానిపై వడ్డీ, ఏదైనా ఉంటే, దానికి పరిమితమై ఉంటుంది.

## సౌకర్యాల యొక్క జోడింపు/ఉపసంహరణ

ఆర్‌బిఎల్ బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు, కార్డుదారు సౌకర్యార్థము మరియు వాడకం కోసం కార్డుదారుకు కార్డు, ATMలు, POS టెర్మినల్స్, ఇంటర్నెట్ లేదా ఇతరత్రా మరియు /లేదా షేర్డ్ నెట్‌వర్క్‌ల ద్వారా ఇతర ఉపకరణాల పైన మరిన్ని సేవలను అందుబాటు చేయవచ్చు. ఈ ఉపకరణాలపై కార్డుదారు చేసిన లావాదేవీలకు సంబంధించిన అన్ని రుసుములు మరియు ఛార్జీలు ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఎప్పటికప్పుడు సమయానుగుణంగా నిశ్చయించబడినట్లుగా కార్డుతో అనుసంధానించబడిన ఖాతాకు డెబిట్ చేయబడతాయి. షేర్డ్ నెట్‌వర్క్‌లు విభిన్న ఫంక్షనాలిటీలు మరియు సర్వీస్ అందజేతలు మరియు వేర్వేరు సేవల కొరకు వేర్వేరు చార్జీలను అందజేయవచ్చునని కార్డుదారు అర్థం చేసుకుంటున్నారు మరియు అంగీకరిస్తున్నారు. ఆర్‌బిఎల్ బ్యాంక్, తన స్వంత విచక్షణ మీద, ఏ సమయములోనైనా, కార్డుదారుకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే, కార్డు మరియు/లేదా దానికి సంబంధించిన సేవలను ఇండియా లోపున/బయట ATMలు/ POS టెర్మినల్/ఇంటర్నెట్/ ఇతర ఉపకరణాలపై ఉపయోగించుకునే సౌకర్యమును ఉపసంహరించుకోవడానికి,

కొనసాగింపు ఆపడానికి, రద్దు చేయడానికి /లేదా ఎత్తి వేయడానికి కూడా అర్హత కల్పించబడి ఉంటుంది మరియు అట్టి రద్దు లేదా ఎత్తివేత నుండి ఏ విధంగానైనా అతనికి జరిగిన ఏదైనా నష్టానికి లేదా దెబ్బ పట్ల కార్డుదారుకు బాధ్యత వహించదు.

## ఆపరేషన్ల (పని వ్యవహారాల) బాధ్యతలు:

1. ఒకవేళ, వైయక్తిక-యేతర కార్డుదారు గనక తన ఆపరేషన్ రూపమును ఉమ్మడి రూపముగా మార్చుకోవాలనుకుంటే, అప్పుడు కార్డుదారు ఖాతా నిర్మాణములో మార్పుల కొరకు ఇచ్చే అభ్యర్థనతో పాటుగా అదనంగా కార్డు మూసివేతకు విడిగా ఒక అభ్యర్థనను ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ ఖాతా యొక్క అధీకృత సంతకందారు అయిన కార్డుదారు గనక వదిలేయాలని కోరుకుంటే, అప్పుడు ఖాతాదారు ఖాతా నిర్మాణములో మార్పుల కొరకు ఇచ్చే అభ్యర్థనతో పాటుగా అదనంగా కార్డు మూసివేతకు విడిగా ఒక అభ్యర్థనను ఇవ్వాల్సి ఉంటుంది.
2. ఆర్‌బిఎల్ బ్యాంక్ తమ ఖాతాలను ఆపరేట్ చేయడానికై అధీకృత వ్యక్తుల నుండి ఎప్పటికప్పుడు అందుకోగలిగిన అట్టి సూచనలన్నింటినీ స్వీకరించడానికి మరియు తదనుగుణంగా నడచుకోవడానికి కార్డుదారు ఇందుమూలంగా బేషరతుగా మరియు నిర్ద్వంద్వంగా ఆర్‌బిఎల్ బ్యాంకుకు అధికారం ఇస్తున్నారు.
3. కార్డు మరియు PIN ని సదరు అధీకృత వ్యక్తుల గమనమునకు, పైన కనబరచిన చిరునామాకు కొరియర్ చేయడానికి కంపెనీ ఇందుమూలంగా బేషరతుగా మరియు నిర్ద్వంద్వంగా ఆర్‌బిఎల్ బ్యాంక్ కు అధికారం ఇస్తోంది.
4. కార్డు సౌకర్యమును పొందడానికి ఉద్దేశించని ఉదంతములో, కార్డుదారు/ అధీకృత వ్యక్తులు అట్టి ఉద్దేశ్యమును ఆర్‌బిఎల్ బ్యాంక్ కు లిఖితపూర్వకంగా తెలియజేస్తారని కార్డుదారు ఇందుమూలముగా అంగీకరిస్తున్నారు.
5. అతనిచే/ఆమెచే ఇవ్వబడిన అతని/ఆమె యొక్క వ్యక్తిగత వివరాల కచ్చితత్వం కోసం కార్డుదారులే బాధ్యత వహిస్తారు. అతని/ఆమె యొక్క వివరాలలో ఏవైనా మార్పులు ఉంటే వాటి గురించి కార్డుదారులు వెంటనే బ్యాంకుకు తెలియజేయాలి.
6. కార్డు మరియు PIN ను ఉంచుకునే జవాబ్దారీ అనేది గోప్యమైనది మరియు కార్డుదారు/ అతని అధీకృత వ్యక్తులకు పరిమితమై ఉండటమనేది సంపూర్ణంగా కార్డుదారు యొక్క ఇష్టం మీదనే ఉంటుందనీ మరియు కార్డు మూలంగా/ ద్వారా నిర్వహించబడే లావాదేవీలు అన్నీ మరియు ఖాతాలకు సంబంధించిన సమాచారము యొక్క ప్రాప్యత కార్డుదారు యొక్క ఏకైక మరియు సంపూర్ణ శ్రమ, బాధ్యత మరియు నష్టబాధ్యత అయి ఉంటుందనీ మరియు కార్డు ద్వారా ఖాతాకు సంబంధించి ఇవ్వబడిన ఏదైనా సూచన అందుకు అధీకృత వ్యక్తులచే ఇవ్వబడిందా లేదా అని పర్యవేక్షించే లేదా రికార్డు చేసేందుకు ఆర్‌బిఎల్ బ్యాంక్ ఎటువంటి బాధ్యతనూ కలిగి ఉండదని మరియు కార్డుదారు ఖాతాకు సంబంధించిన సమాచారము యొక్క

ప్రాప్యతతో సహా దానికే పరిమితం కాకుండా దాని నుండి కార్డు ద్వారా బదిలీలు/విత్‌డ్రాయల్స్ సహా ఏవేని లావాదేవీలకు ఆర్‌బిఎల్ బ్యాంక్ ను బాధ్యులు లేదా జవాబుదారీగా చేయరనీ కార్డుదారు ఇందుమూలముగా తెలియజేస్తున్నారు, అంగీకరిస్తున్నారు, నిర్ధారిస్తున్నారు మరియు సమ్మతిస్తున్నారు.

7. ఇప్పటినుండీ ఇక ముందుకు కార్డు యొక్క దుర్వినియోగం వల్ల మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ చే అధీకృత వ్యక్తుల నుండి అందుకోబడిన సూచనల మేరకు ఆర్‌బిఎల్ బ్యాంక్ చే తీసుకోబడే అట్టి చర్య మరియు/లేదా అందుకు సంబంధించిన లేదా దానిపట్ల ఆకస్మికమైన ఏదైనా వ్యవహారము లేదా దానికి సంబంధించి ఉత్పన్నమయ్యే అన్ని రకాల నష్టాలు, క్లెయిములు, కోల్పోతలు, చర్యలు, దావాలు, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు ఏవైనా కానీ వాటి నుండి ఆర్‌బిఎల్ బ్యాంక్ ను నష్టబాధ్యత రహితంగా చేయడానికి మరియు ఎప్పటికప్పుడు మరియు అన్ని సమయాలలోనూ బాధ్యుల్ని చేయకుండా ఉండేందుకు కార్డుదారు ఇందుమూలంగా నిర్ద్వంద్వంగా అంగీకరిస్తున్నారు.
8. ఆర్‌బిఎల్ బ్యాంక్ కు కలిగిన ఏదైనా ద్రవ్యరూప నష్టము, హాని లేదా గాయపడటం లేదా బాధపడటానికి సంబంధించి ఏదైనా మొత్తమును ఆర్‌బిఎల్ బ్యాంక్ నుండి అట్టి డిమాండును అందుకున్న తేదీ నుండి మూడు రోజుల కాలవ్యవధి లోపున ఎటువంటి నిరసన లేదా నిలదీయడం లేకుండా ఆర్‌బిఎల్ బ్యాంక్ కు చెల్లించడానికి కార్డుదారు తదుపరి ఒప్పుకుంటున్నారు.

## వెల్లడింపులు:

ఒకవేళ కార్డుదారు గనక కార్డుపై బకాయీ పడి ఉన్న ఏదైనా మొత్తము యొక్క చెల్లింపు లేదా తిరిగిచెల్లింపులో వైఫల్యానికి పాల్పడిన పక్షములో, ఆర్‌బిఎల్ బ్యాంక్ మరియు/లేదా భారతీయ రిజర్వు బ్యాంకు (RBI) అట్టి వైఫల్యము యొక్క వివరాలను వర్తింపును బట్టి కార్డుదారు పేరుతో సహా మరియు/లేదా వారి డైరెక్టర్లు/భాగస్థులు/సహ-దరఖాస్తుదారులను వైఫల్యదారులుగా ఆర్‌బిఎల్ బ్యాంక్ లేదా RBI తమ సంపూర్ణ విచక్షణతో సముచితమైనదని భావించినట్టి తీరులో మరియు అట్టి మాధ్యమం ద్వారా వెల్లడించే లేదా ప్రచురించే నిర్హేతుకమైన హక్కును కలిగి ఉంటారని కార్డుదారు ఇందుమూలముగా అంగీకరిస్తున్నారు. కార్డుదారు యొక్క వివరాలు మరియు తిరిగిచెల్లింపు చరిత్ర సమాచారము మరియు షరతులకు సంబంధించిన మరియు కలిగియున్న సమాచారము అంతా లేదా కార్డు కొరకు చేయబడిన దరఖాస్తులో వ్యక్తీకరించబడిన సమాచారమును తన అనుబంధ సంస్థలు/బ్యాంకులు/ఆర్థిక సంస్థలు/క్రెడిట్ బ్యూరోలు/ క్రెడిట్ రేటింగ్ సంస్థలు/ చట్టబద్ధ సంఘాలకు అవసరమైనట్లుగా మార్పిడి చేయడానికి, పంచుకోవడానికి లేదా వారితో భాగం పంచుకోవడానికి కార్డుదారు ఆర్‌బిఎల్ బ్యాంక్ కు ఇందుమూలముగా అధికారం ఇస్తున్నారు మరియు పైన చెప్పబడిన సమాచారమును ఉపయోగించుకున్నందుకు ఆర్‌బిఎల్ బ్యాంక్ /దాని అనుబంధకులు మరియు వారి ఏజెంట్లను బాధ్యుల్ని చేయరు.

## రుసుములు మరియు ఛార్జీలు:

కార్డు కొరకు వార్షిక రుసుములు బ్యాంక్ యొక్క ప్రస్తుతమున్న రేటుతో దరఖాస్తు/ నవీకరణ పైన కార్డుకు అనుసంధానం చేయబడిన ప్రాథమిక ఖాతాకు డెబిట్ చేయబడతాయి. రుసుములు తిరిగి చెల్లించదగినవి కావు. ఆర్‌బిఎల్ బ్యాంక్ సమయానుగుణంగా ఎప్పటికప్పుడు పేర్కొనే అట్టి కనీస నిల్వ మొత్తాన్ని కార్డుదారు ఎల్లప్పుడూ తన ఖాతాలో నిర్వహణ చేయాల్సి ఉంటుంది. ఒక కార్డును జారీ చేయడానికి లేదా తిరిగి జారీ చేయడానికై కార్డుదారుకు ఛార్జీ విధించడానికి మరియు/లేదా కార్డుపై కార్డుదారు చేపట్టిన ఏవేని లావాదేవీల కొరకు ఏవైనా రుసుములు/ఛార్జీలు విధించడానికి ఏ సమయములోనైనా ఆర్‌బిఎల్ బ్యాంక్ హక్కు కలిగి ఉంటుంది. ఏవైనా ప్రభుత్వ ఛార్జీలు, డ్యూటీ లేదా డెబిట్లు, లేదా కార్డు యొక్క వాడకము వల్ల చెల్లించదగిన పన్ను చెల్లించడం కార్డుదారు యొక్క బాధ్యతగా ఉంటుంది మరియు ఒకవేళ ఆర్‌బిఎల్ బ్యాంక్ (ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగా గానీ) పైన విధించబడినట్లయితే, ఆర్‌బిఎల్ బ్యాంక్ అట్టి ఛార్జీలు, డ్యూటీ లేదా పన్నును ఖాతాపై డెబిట్ చేస్తుంది. అదనంగా, షేర్డ్ నెట్‌వర్క్‌ల యొక్క ఆపరేటర్లు తమ ATM/ POS టెర్మినల్/ఇతర ఉపకరణముపై ప్రతి వాడకానికీ అదనపు ఛార్జీని విధించవచ్చు, మరియు అట్టి ఇతర వర్తించు రుసుములు/ఛార్జీలతో సహా ఏదేని అట్టి ఛార్జీ కార్డుదారు యొక్క ఖాతా నుండి తగ్గించుకోబడుతుంది. బ్యాంకుచే ఎప్పటికప్పుడు ప్రకటించబడే విధంగా అట్టి సౌకర్యాలకు విడిగా సర్వీస్ ఛార్జీలు విధించబడతాయి మరియు కార్డుదారు యొక్క ఖాతా నుండి అవి తగ్గించుకోబడతాయి. అట్టి ఫీజులను తగ్గించుకోవడానికి గాను ఖాతాలో తగినన్ని నిధులు లేని సందర్భములో, ఏవేని తదుపరి లావాదేవీలను తిరస్కరించుటకు బ్యాంకు హక్కును కలిగి ఉంటుంది. ఒకవేళ ఖాతాలు గనక అధికంగా డ్రా చేయబడిన (ఓవర్ డ్రాన్) ఖాతాలుగా వర్గీకరణ చేయబడిన పక్షములో, కార్డుదారు వెంటనే ఖాతా బ్యాలన్స్ స్థితిని సరిపరచుకోవాల్సి ఉంటుంది. ఖాతా అధికంగా డ్రా చేయబడిన అట్టి ప్రతి సందర్భములోనూ, ఖాతా లోని డెబిట్ నిల్వ మొత్తముపై విధించబడే వడ్డీకి అదనంగా ఒక టోకు ఛార్జీ విధించబడుతుంది. ఈ ఛార్జీ బ్యాంకుచే నిర్ధారించబడుతుంది మరియు ఎప్పటికప్పుడు సమయానుగుణంగా ప్రకటించబడుతుంది. కార్డు లావాదేవీల కారణంగా ఒక ఖాతా గనక అధికంగా డ్రా (ఓవర్ డ్రాన్) చేయబడి ఉన్న పక్షములో, ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే ఈ మొత్తమును కార్డుదారు ఉమ్మడిగా లేదా ఒంటరిగా కలిగియున్న ఇతర ఖాతాలలో దేనియందైనా ఉన్న ఏదైనా జమపై సరి చేయడానికి బ్యాంకు హక్కును కలిగి ఉంటుంది. ఈ షరతులలోనిది ఏదీ కూడా చట్టప్రకారం లేదా బ్యాంకు మరియు కార్డుదారు మధ్య ఎప్పటికప్పుడు జీవనాధారంగా కుదుర్చుకోబడే మరేదేని ఒప్పందానికి అనుగుణంగా డబ్బు సమకూర్పు, బదిలీ మరియు వర్తింపు యొక్క బ్యాంకు హక్కును ప్రభావితం చేయదు. కార్డుకు సంబంధించి కార్డుదారుచే తనకు రావాల్సిన డబ్బును సేకరించుకోవడంలో తాను చేసిన ఏవైనా ఖర్చులను కార్డుదారు అతని ఖాతా నుండి తగ్గించుకోవడానికి కూడా ఆర్‌బిఎల్ బ్యాంక్ కు కార్డుదారు అధికారం ఇస్తున్నారు మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్ ని నష్టబాధ్యత లేకుండా చేస్తున్నారు. (సహేతుకమైన చట్టబద్ధ రుసుములతో సహా ఎటువంటి పరిమితి లేకుండా). ఖాతాలో కనీస నిల్వ మొత్తాన్ని

నిర్వహించనందుకు గాను ఆర్‌బిఎల్ బ్యాంక్ తన విచక్షణ మేరకు అదనపు/ అపరాధ రుసుములను విధించవచ్చు. పేర్కొనబడిన కనీస నిల్వ మొత్తము నిబంధనకు అదనంగా, కార్డు యొక్క వాడకం కోసం ఆర్‌బిఎల్ బ్యాంక్ సర్వీస్ లేదా ఇతర ఛార్జీలను విధించవచ్చు, వాటి గురించి కార్డుదారుకు ఎప్పటికప్పుడు తెలియజేయడం జరుగుతుంది. కార్డుదారుచే అంతర్జాతీయంగా చెల్లుబాటయ్యే అతని డెబిట్ కార్డు ద్వారా ఎంటర్ చేయబడిన లావాదేవీల విషయములో, కార్డుదారు యొక్క ఖాతాలో ఉన్న కరెన్సీలో ఉన్న మొత్తానికి సమానమైన మొత్తము, ప్రాసెసింగ్ ఛార్జీలు, ద్రవ్యమార్పిడి ఛార్జీలు, ఏవైనా ఉంటే ఫీజులతో సహా VISA/ MASTERCARD/ NPCI నిబంధనల మేరకు ఛార్జ్ చేయబడతాయి, అట్టి లావాదేవీల కొరకు ఏవేని ఇతర సర్వీస్ ఛార్జీలు ఇండియాలోని ఆర్‌బిఎల్ బ్యాంక్ తో ఉన్న కార్డుకు అనుసంధానించబడిన ఖాతాకు డెబిట్ చేయబడతాయి. ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఎప్పటికప్పుడు నిశ్చయించబడినట్లుగా కార్డుకు సంబంధించి అన్ని ఛార్జీలనూ కార్డుతో అనుసంధానించబడిన ఖాతాకు డెబిట్ చేయడం ద్వారా వసూలు చేసుకోవడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ కి కార్డుదారు అధికారం ఇస్తున్నారు. ఆర్‌బిఎల్ బ్యాంక్ చే నిర్దిష్టపరచబడిన వర్తించే రుసుములు మరియు ఛార్జీల యొక్క వివరాలు ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ మరియు/ లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క బ్రాంచీలలో డిస్‌ప్లే చేయబడతాయి. ఈ నాటికి వర్తించే టారిఫ్ పై వివరాల కోసం దయచేసి ఛార్జీల యొక్క షెడ్యూలును ఇక్కడ చూడండి: (https://www.rblbank.com/pdf-pages/service-charges).

## వస్తువులు మరియు సేవల యొక్క నాణ్యత:

కార్డుదారుచే మర్చంట్ వ్యవస్థాపనల నుండి కొనుగోలు చేసిన లేదా పొందిన మర్చండైజ్, మర్చండైజ్ వ్యారెంటీ లేదా సేవల కొరకు, డెలివరీలో ఆలస్యము, డెలివరీ చేయకపోవడం, వస్తువులు అందకపోవడం లేదా లోపము ఉన్న వస్తువులు అందడంతో సహా ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏ విధంగానూ కార్డుదారుకు బాధ్యత వహించజాలదు. కార్డు అనేది కేవలం వస్తువులు కొనుగోలు చేయడానికి మరియు/లేదా సేవలను పొందడానికి కార్డుదారుకు కల్పించబడిన ఒక సౌకర్యం మాత్రమే అని నిర్ద్వంద్వంగా అర్థం చేసుకోవాలి, మర్చండైజ్ గురించి ఆర్‌బిఎల్ బ్యాంక్ ఎటువంటి భరోసానూ ఇవ్వదు లేదా దాని నాణ్యత, డెలివరీ గురించి లేదా ఇతరత్రా ఎటువంటి వినతినీ చేయదు. మర్చండైజ్ కు సంబంధించిన ఏదైనా వివాదము లేదా క్లెయిమును కార్డు సభ్యుడు మర్చంట్ వ్యవస్థాపనతో పరిష్కారం చేసుకోవాలి. క్లెయిము లేదా వివాదము యొక్క ఉనికి అనేది, కార్డు సభ్యుడు ఆర్‌బిఎల్ బ్యాంక్ కు బకాయీ పడి ఉన్న ఛార్జీలన్నింటినీ చెల్లించడానికి గల అతని/ ఆమె యొక్క కర్తవ్యబాధ్యతలను తప్పించజాలదు మరియు కార్డు సభ్యుడు అట్టి ఛార్జీలను సకాలములో చెల్లించడానికి అంగీకరిస్తున్నారు.

## వివాదములు:

కార్డు స్వీకారానికి మరియు/లేదా గౌరవించడానికి ఏదైనా మర్చంట్ వ్యవస్థాపన తిరస్కరిస్తే, అందుకు ఆర్‌బిఎల్ బ్యాంక్ ఎటువంటి బాధ్యతనూ స్వీకరించదు. ఒక మర్చంట్ వ్యవస్థాపనతో ఒక లావాదేవీకి సంబంధించిన వివాదం విషయంలో, కార్డుదారు యొక్క సంతకముతో కలిపి కార్డు నంబరు కనబరచబడియున్న ఒక ఛార్జ్/ సేల్స్ స్లిప్ ఆర్‌బిఎల్ బ్యాంక్ మరియు కార్డుదారు మధ్య అంతిమ నిరూపణగా ఉంటుంది మరియు కార్డుదారు మరియు ఆర్‌బిఎల్ బ్యాంక్, కార్డుదారు యొక్క సంతృప్తి మేరకు కార్డుదారు కొనుగోలు చేసిన/కొనుగోలు చేయబడే వస్తువులను అందుకున్నారా లేదా పొందిన/పొందబోయే సేవలను అందుకున్నారా లేదా అని నిర్ధారించుకోవలసిన అవసరం ఉండదు. ఖాతా స్టేట్‌మెంటులో కనబరచబడినట్టి ఏదైనా ఛార్జీకి సంబంధించి కార్డుదారుకు ఏదైనా వివాదము ఉన్న పక్షములో, కార్డుదారు ఖాతా స్టేట్‌మెంటు యొక్క తేదీ నుండి 15 రోజుల లోపున వివరాలను ఆర్‌బిఎల్ బ్యాంక్ కు తెలియబరచాలి, అందుకు విఫలమైన పక్షములో, అన్ని ఛార్జీలు ఆమోదించదగినవి మరియు సక్రమంగా ఉన్నట్లుగా భావించబడుతుంది. ఆర్‌బిఎల్ బ్యాంక్ తన స్వంత సంపూర్ణ విచక్షణ మేరకు 15 రోజుల కంటే ముందు ఉన్న ఛార్జీలపై ఏవేని వివాదాలను స్వీకరించవచ్చు. ఖాతా స్టేట్‌మెంటులో కనబరచబడినట్టి వర్తించదగిన ఛార్జీతో, బాధిత కార్డుదారు యొక్క అసమ్మతిని, అసమ్మతి యొక్క నోటీసు అందిన నాటి నుండి రెండు నెలల లోపున పరిష్కరించడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ గౌరవప్రదమైన మరియు సహేతుకమైన ప్రయత్నాలు చేస్తుంది. అట్టి ప్రయత్నము తర్వాత గనక కనబరచబడిన ఛార్జీ సరియైనదని ఆర్‌బిఎల్ బ్యాంక్ నిశ్చయించినచో, అప్పుడు అది అదే విషయాన్ని సేల్స్ స్లిప్ లేదా చెల్లింపు అభ్యర్థన యొక్క కాపీతో సహా వివరాలను జతపరుస్తూ కార్డుదారుకు తెలియబరుస్తుంది. షేర్డ్ నెట్‌వర్క్ ఎటిఎం లావాదేవీకి సంబంధించి ఏదైనా వివాదము వీసా/ మాస్టర్‌కార్డ్/ ఎన్‌పిసిఐ నిబంధనల ప్రకారము పరిష్కరించబడుతుంది. కార్డుదారు షేర్డ్ నెట్‌వర్క్ లతో జరిపి ఉండినటువంటి ఏవేని వ్యవహారాలకూ ఆర్‌బిఎల్ బ్యాంక్ బాధ్యతను స్వీకరించదు. ఏదైనా షేర్డ్ నెట్‌వర్క్ ATM కు సంబంధించి కార్డుదారుకు ఏవైనా ఫిర్యాదులు ఉన్న పక్షములో, కార్డుదారు షేర్డ్ నెట్‌వర్క్ తో వ్యవహారాన్ని పరిష్కరించుకోవాలి మరియు అలా చేయుటలో వైఫల్యము అతడిని ఆర్‌బిఎల్ బ్యాంక్ పట్ల ఏవేని కర్తవ్యబాధ్యతల నుండి విముక్తుణ్ణి చేయదు. అయినప్పటికీ, కార్డుదారు ఆ ఫిర్యాదు గురించి వెంటనే ఆర్‌బిఎల్ బ్యాంక్ కు తెలియజేయాల్సి ఉంటుంది. నష్టపరిహారం మరియు పరిరక్షణ పాలసీ గురించి తెలుసుకోవడానికై, దయచేసి క్లిక్ చేయండి https://rb.gy/2m0ir

## శాసించు చట్టాలు మరియు న్యాయపరిధి:

షరతుల వల్ల ఉత్పన్నమయ్యే ఏదేని చట్టపరమైన చర్య లేదా అనుసరణలు ఇండియా లోని ముంబై కోర్టులు లేదా ట్రిబ్యునళ్ళ దృష్టికి తీసుకురాబడుతుందని మరియు అవి నిర్ద్వంద్వంగా ఆ కోర్టు లేదా ట్రిబ్యునల్ యొక్క

న్యాయపరిధికి సమర్పించబడతాయనీ ఆర్‌బిఎల్ బ్యాంక్ మరియు కార్డుదారు అంగీకరిస్తున్నారు. అయినప్పటికీ, ఆర్‌బిఎల్ బ్యాంక్, తన స్వంత సంపూర్ణ విచక్షణ మేరకు, ఈ షరతులు మరియు నిబంధనలచే ఉత్పన్నమయ్యే ఏవేని చట్టబద్ధమైన చర్యలను ఏదేని ఇతర కోర్టు, ట్రిబ్యునల్ లేదా తగిన ఇతర వేదికలో ప్రారంభించవచ్చు, మరియు కార్డుదారు ఇందుమూలముగా న్యాయపరిధికి సమ్మతిస్తున్నారు. ఈ షరతులు భారతదేశం యొక్క చట్టాలచే శాసించబడతాయి మరియు వాటికి అనుగుణంగా భావించబడతాయి.

## మార్పుల యొక్క ప్రకటన:

వడ్డీ ఛార్జీలు లేదా రేట్లను మరియు లెక్కింపు యొక్క పద్ధతులను ప్రభావితం చేసే మార్పులతో సహా వాటికే పరిమితం కాకుండా కార్డుపై అందజేపబడే ఏవైనా షరతులు, ఫీచర్లు మరియు ప్రయోజనాలను ఏ సమయంలోనైనా సవరించడానికి లేదా జోడించడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ సంపూర్ణమైన విచక్షణ కలిగి ఉంటుంది. కార్డు క్రింద మొత్తాలు అన్నీ పూర్తిగా తిరిగి చెల్లించబడే వరకూ సవరించబడిన ఈ షరతుల క్రింద విధించబడే ఛార్జీలు మరియు ఇతర కర్తవ్యబాధ్యతలు అన్నింటికీ కార్డుదారు బాధ్యులుగా ఉంటారు. సవరించబడిన ఈ షరతులను ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క వెబ్‌సైటుపై ఎక్కించడం ద్వారా లేదా ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఎప్పటికప్పుడు నిర్ణయించబడిన మరే ఇతర తీరులోనైనా వాటిని ఆర్‌బిఎల్ బ్యాంక్ తెలియబరచవచ్చు. ఈ షరతులు మరియు నిబంధనలు మరియు వాటికి ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ పైన పోస్టు చేయబడే సవరణలతో సహా వాటిని క్రమం తప్పకుండా సమీక్షించడానికి కస్టమరు బాధ్యత వహిస్తారు. షరతులలో చేయబడిన మార్పు యొక్క పర్యవసానంగా ఒకవేళ కార్డుదారు గనక కార్డు కొనసాగుదలను ఆపివేయాలని కోరుకున్న పక్షములో, సమాచారము తెలియజేయబడిన తేదీ/ ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ పైన సవరించబడిన షరతులు అప్‌లోడ్ చేయబడిన తేదీ నుండి రెండు నెలల కాలవ్యవధి లోపున అతను ఆ పని చేయవచ్చు. అయినప్పటికీ, అట్టి సవరించబడిన షరతుల యొక్క ప్రకటన అనంతరం అతడు కార్డు వాడకమును కొనసాగించినట్లయితే, సవరించబడిన షరతులను అతను స్వీకరించినట్లుగా భావించబడుతుంది. . షరతులు మరియు నిబంధనలలో ఏదైనా మార్పు జరిగితే, పైన చెప్పబడిన రీతిలో దాని అమలు యొక్క తేదీకి ఒక నెల రోజుల ముందుగా కార్డు సభ్యుడికి తెలియజేయబడుతుంది.

## ఇంటర్నెట్ వెబ్‌సైట్ వాడకము:

కార్డు దేశీయంగా ఉపయోగించదగిన కార్డు అయి ఉంటే తప్ప, కార్డును కార్డుదారు (ఆర్‌బిఎల్ బ్యాంక్ చే ఇతరత్రా తెలియజేయబడి ఉంటే తప్ప) ఇండియా మరియు విదేశాలలో అన్ని ఇంటర్నెట్ వెబ్‌సైట్లపై ఉపయోగించవచ్చు. లావాదేవీ యొక్క మొత్తము వెంటనే కార్డుకు అనుసంధానం చేయబడిన ఖాతా నుండి డెబిట్ చేయబడుతుంది. కార్డు నంబరు, గడువు ముగిసే తేదీ, కార్డు వెరిఫికేషన్ విలువ (CVV), సెక్యూరిటీ డిజిట్స్ మరియు వన్-టైమ్ పాస్‌వర్డ్ (OTP) సహాయముతో కార్డు ఆపరేట్ చేయదగినదిగా ఉంటుంది. వస్తువులు మరియు సేవల సరఫరాతో

సహా ఐతే వాటికే పరిమితం కాకుండా ఇంటర్నెట్ వెబ్‌సైట్ ద్వారా కార్డుదారు కలిగి ఉండగల ఏవేని వ్యవహారాలకు బ్యాంకు ఎటువంటి బాధ్యతనూ స్వీకరించబోదు. ఇంటర్నెట్ వెబ్‌సైట్ ద్వారా ఉంచబడిన ఏదేని లావాదేవీకి సంబంధించి కార్డుదారుకు గనక ఏవైనా ఫిర్యాదులు ఉన్నచో, ఆ వ్యవహారాన్ని కార్డుదారు మర్చంట్ తో పరిష్కరించుకోవాల్సి ఉంటుంది మరియు అలా చేయుటలో వైఫల్యము అతడిని బ్యాంకుకు ఉన్న ఏవేని కర్తవ్య బాధ్యతల నుండి విముక్తుణ్ణి చేయదు. అయినప్పటికీ, ఈ ఫిర్యాదు గురించి కార్డుదారు వెంటనే బ్యాంకుకు తెలియజేయాల్సి ఉంటుంది. ఏదైనా ఇంటర్నెట్ వెబ్‌సైట్ చే ఏదైనా సర్-ఛార్జీ విధించబడితే అందుకు బ్యాంకు ఎటువంటి బాధ్యతనూ స్వీకరించదు మరియు అది లావాదేవీ మొత్తముతో కార్డుదారు యొక్క ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. చెల్లింపు కొరకు ఇంటర్నెట్ వెబ్‌సైట్ నుండి బ్యాంక్ చే అందుకోబడిన ఏదైనా ఛార్జీ లేదా ఇతర చెల్లింపు అభ్యర్థన, కార్డు పోగొట్టుకున్న, చోరీ అయిన, లేదా మోసపూరితంగా దుర్వినియోగం చేయబడి ఉంటే తప్ప, అట్టి అభ్యర్థనపై రికార్డు చేయబడిన ఛార్జీ ఆ ఇంటర్నెట్ వెబ్‌సైట్ ను ఉపయోగించి కార్డుదారు ద్వారా సరైన విధంగా చేయబడిందనేందుకు అంతిమ ఋజువుగా ఉంటుంది, ఆ ఋజువు యొక్క భారము కార్డుదారు పైననే ఉంటుంది. ఒకవేళ ఒక కార్డుదారు గనక ఒక పొరపాటు లేదా మర్చండైజ్ త్రిప్పి పంపిన కారణంగా, పూర్తి చేయబడిన ఒక లావాదేవీని రద్దు చేసుకోవాలనుకున్న పక్షములో, ఇంటర్నెట్ వెబ్‌సైట్ వద్ద మునుపటి లావాదేవీని రద్దు చేయాలి మరియు రద్దు చేయబడిన లావాదేవీ యొక్క ఎలక్ట్రానిక్ రశీదు కాపీని కార్డుదారు తన స్వాధీనములో ఉంచుకోవాలి. అట్టి లావాదేవీల కారణంగా డెబిట్స్ వెనక్కి చేయడం/రీఫండ్ చేయడం మాన్యువల్ గా ప్రక్రియ జరపబడుతుంది, మరియు ఒకవేళ అడిగినచో, రద్దు చేయబడిన రశీదు యొక్క ఎలక్ట్రానిక్ కాపీని కార్డుదారు సమర్పించాల్సి ఉంటుంది.

## బీమా ప్రయోజనము:

కార్డుదారుకు, కార్డు క్రింద, ఒక బీమా కంపెనీతో కుదుర్చుకున్న కట్టుబాటుతో ఆర్‌బిఎల్ బ్యాంక్ ద్వారా ఎప్పటికప్పుడు వివిధ బీమా ప్రయోజనాలు అందజేయబడవచ్చు. అట్టి బీమా వర్తింపు కారణంగా లేదా దానికి సంబంధించి అట్టి బీమా వర్తింపులో ఏదైనా లోపము లేదా కొరత ఉన్న కారణంగా ఉత్పన్నమైన ఏదేని వసూలు లేదా నష్టపరిహారం యొక్క చెల్లింపు, క్లెయిముల ప్రాసెసింగ్ లేదా పరిష్కరణ, లేదా ఇతరత్రా కారణాల వల్ల ఉత్పన్నమయ్యే వ్యవహారం పట్ల తాను ఆర్‌బిఎల్ బ్యాంక్ ను బాధ్యులుగా చేయబోనని మరియు అట్టి వ్యవహారాలు అన్నియునూ నేరుగా బీమా కంపెనీతోనే ప్రస్తావించి పరిష్కరించుకోవడం జరుగుతుందనీ కార్డుదారు ప్రత్యేకంగా తెలియజేస్తున్నారు. క్లెయిమును పరిష్కరించడానికి బీమా కంపెనీ మాత్రమే ఏకైక బాధ్యత కలిగి ఉంటుంది. తదుపరిగా, ఆర్‌బిఎల్ బ్యాంక్ ఏ సమయములోనైనా (తన స్వంత విచక్షణతో మరియు అందుకు సంబంధించి కార్డుదారుకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే లేదా ఎటువంటి కారణం తెలియజేయకుండానే) అట్టి బీమా వర్తింపు యొక్క ప్రయోజనాన్ని ఎత్తివేయవచ్చు, ఉపసంహరించుకోవచ్చు లేదా రద్దు చేయవచ్చు, మరియు ఈ ప్రయోజనాన్ని కొనసాగించడానికి ఆర్‌బిఎల్ బ్యాంక్ పైన ఎటువంటి కట్టుబడి కర్తవ్యబాధ్యత

ఉండబోదు అని కూడా కార్డుదారు అంగీకరిస్తున్నారు మీ డెబిట్ కార్డుపై బీమా వర్తింపు గురించి మరింతగా తెలుసుకోవడానికై, దయచేసి ఈ URL క్లిక్ చేయండి:https://bit.ly/3ngE9p0

## బాధ్యతలు:

- కస్టమరుచే డెబిట్ కార్డు నంబరు, క్రెడిట్ కార్డు నంబరు, నెట్ బ్యాంకింగ్ ఐడి మరియు పాస్‌వర్డ్, PIN, CVV నంబరు, మొబైల్ బ్యాంకింగ్ యాప్ (MoBank) మొదలగు వంటి కీలకమైన సమాచారముతో రాజీ పడిన కారణంగా మరియు/ లేదా కస్టమరు గనక భద్రత మరియు గోప్యత ఆవశ్యకతలను గమనించుటలో విఫలమైన కారణంగా ఖాతా యొక్క దుర్వినియోగము /అనధీకృత వాడకం ఫలితంగా ఒకవేళ కస్టమరుకు గనక నష్టం జరిగితే ఎటువంటి విధంగానూ బ్యాంకు జవాబుదారీ/బాధ్యత వహించబోదని కస్టమరు అంగీకరించాలి మరియు బేషరతుగా స్వీకరించాల్సి ఉంటుంది.
- వాటి కొరకు సబ్‌స్క్రైబ్ చేసుకునేటప్పుడు తనకు కంప్యూటర్లు/ ఎలక్ట్రానిక్స్/ డిజిటల్ యంత్రసామాగ్రి మరియు ఛానల్స్ మొదలగు వాటిపై పని చేయగలిగిన పరిజ్ఞానము ఉందని కస్టమరు తెలియజేస్తున్నారు మరియు భరోసా ఇస్తున్నారు.
- పైన జాబితా చేయబడిన విధంగా ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ ఛానల్స్ ఉపయోగించుటలో ఇమిడియున్న ముప్పులు, బాధ్యతలు మరియు నష్టబాధ్యతల గురించి కస్టమరు అవగాహన కలిగి ఉండాలి మరియు బ్యాంకు నుండి అదే సౌకర్యాన్ని పొందిన తర్వాత సరైన పరిగణన తీసుకోవాలి.
- ఎలక్ట్రానిక్ ఉపకరణాలు అనగా, సెల్యులర్ ఫోన్లు, లేదా ఎలక్ట్రానిక్ పరికర సామాగ్రి/ హార్డ్ వేర్/ అప్లికేషన్లు, ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్లు మున్నగు వాటి భద్రత మరియు రక్షణ చూసుకోవడానికి కస్టమరు బాధ్యులుగా ఉంటారు మరియు అట్టి ఉపకరణాల పట్ల ఏదైనా దుర్వినియోగము లేదా అనధీకృత ప్రాప్యత జరిగిన పక్షములో పూర్తి బాధ్యత/ నష్టబాధ్యతను తీసుకోవాలి.
- బహిరంగ డొమైన్ (క్షేత్రము) నుండి తమకు ఉద్దేశించబడని ఏదైనా డేటా లేదా సమాచారము అందుకున్న మీదట SMS, ఇమెయిల్, లేఖలు, ఫోన్ కాల్స్, అలర్టులు మొదలగు వాటి ద్వారా వెంటనే కస్టమరు బ్యాంకుకు తెలియజేయాలి మరియు అట్టి డేటాను దుర్వినియోగం చేయకూడదు.
- ID, పాస్‌వర్డ్, PIN, MPIN, కార్డు వివరాలు మొదలగు కార్డు వివరాలతో పాటుగా ఖాతా క్రెడెన్షియల్స్ యొక్క భద్రతను నిర్ధారించుకోవడానికి కస్టమరు సాధ్యమైన చర్యలన్నింటినీ తీసుకోవాలి మరియు ఎటువంటి సమయములోనూ ఏ ఒక్కరికీ వాటిని తెలియజేయకూడదు లేదా రాజీ పడకూడదు.
- ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క ప్రతినిధులు కస్టమరుకు కాల్ చేసి ఎప్పటికీ కార్డు వివరాలు, CVV, PINలు మరియు ఓటీపి కోసం అడగరు. వాటిని ఎవ్వరితోనూ పంచుకోవద్దని మిమ్మల్ని కోరుతున్నాము.

* ఒకవేళ డెబిట్ కార్డు యొక్క అనుమానిత దుర్వినియోగము/ అనధీకృత వాడకం జరిగిన పక్షములో, కస్టమరు వెంటనే ఆర్‌బిఎల్ బ్యాంక్ కస్టమర్ కేర్ కు 18001238040 పై కాల్ చేసి డెబిట్ కార్డును బ్లాక్ చేయించుకోవాలి.
* ఒక మోసకారితో కస్టమరు ఏదైనా సమాచారమును పంచుకున్న పక్షములో, అందుకు బ్యాంకు ఎటువంటి బాధ్యతనూ వహించబోదు.
* మరిన్ని వివరాల కోసం, దయచేసి ఆర్‌బిఎల్ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ పైన సవివరమైన డెబిట్ కార్డ్ షరతులు మరియు నిబంధనలను చదువుకోండి.
* తన కార్డు దుర్వినియోగము/ చోరీ/పోగొట్టుకుపోవడం జరిగినప్పుడు ఏర్పరచబడిన పద్ధతి ప్రకారము కస్టమరు వెంటనే ఎలక్ట్రానిక్ ఛానల్ నుండి దానిని డీ-రిజిస్టర్ చేసుకోవడానికి తగు చర్య తీసుకోవాలి.
* ఖాతా యొక్క ఏదేని అనుమానిత/ అనధీకృత వాడకము జరిగిన పక్షములో, ఇవ్వబడిన మార్గాలలో దేనినైనా ఉపయోగించుకొని కస్టమరు తక్షణమే బ్యాంకుకు తెలియజేయాలి.
* USER ID, మొబైల్ యాప్ మరియు/ లేదా రిజిస్టర్డ్ మొబైల్ ఫోన్ నంబర్ /ఇమెయిల్ ఐడి నుండి ఉత్పన్నమయ్యే ఏదేని చెల్లుబాటు లావాదేవీని కస్టమరు అంగీకరిస్తారు మరియు MPIN/ఓటిపి/పాస్‌వర్డ్/సివివి వాడకం ద్వారా అధీకృతపరచబడిన లావాదేవీ కస్టమరు చేతనే మొదలుపెట్టబడి ఉంటుందని ఊహించబడుతుంది.

## కస్టమర్ విజ్ఞప్తుల పరిష్కారము

మీ ఫిర్యాదులు అనేవి మా పొరపాట్ల నుండి గుణపాఠం నేర్చుకోవడానికి మాకు అవకాశాలు అని మేము అర్థం చేసుకుంటాము. మేము ఫిర్యాదులు అన్నింటితోనూ సమంజసంగా, సమగ్రతతో మరియు కఠినమైన ప్రమాణాలు మరియు వేళా నియమాలతో వ్యవహరిస్తాము. పోటీదాయకమైన బ్యాంకింగ్ యొక్క ప్రస్తుత సన్నివేశములో, సుస్థిరమైన వ్యాపార ఎదుగుదలకు ఖాతాదారు సేవలో శ్రేష్ఠతయే అత్యంత ముఖ్యమైన సాధనముగా ఉంటుంది. ఏ కార్పొరేట్ సంస్థలో అయినా కస్టమర్ ఫిర్యాదులు అనేవి బిజినెస్ జీవితం యొక్క ఒక భాగమై ఉంటాయి. ఒక సేవా సంస్థగా, కస్టమర్ సేవ మరియు కస్టమర్ సంతృప్తి అనేవి మేము దృష్టి సారించే ప్రధాన అంశాలుగా ఉంటాయి. సకాలములో మరియు సమర్థవంతమైన సేవను అందించడం కొత్త కస్టమర్లను ఆకర్షించడానికి మాత్రమే కాదు, ఐతే ప్రస్తుతమున్న వారిని నిలుపుకోవడానికి కూడా అని మేము నమ్ముతాము. మా బ్యాంకు మెరుగైన కస్టమర్ సేవను అందించడానికి గాను ఉద్దేశించబడిన అనేక చొరవలతో ముందుకు వచ్చింది మరియు కస్టమర్లకు బయట సేవ ఇవ్వాలనే దృష్టితో ఒక మెరుగైన ఫిర్యాదుల పరిష్కార పద్ధతిని తీసుకువచ్చింది. ఈ క్రింది లింక్ పైన క్లిక్ చేయడం ద్వారా మీరు వివరాల కొరకు మా కస్టమర్ విజ్ఞప్తి పరిష్కార పాలసీని చదువుకోవచ్చు.

కస్టమర్ విజ్ఞప్తుల పరిష్కారము పాలసీ

మీ విజ్ఞప్తుల పరిష్కారము కొరకు బ్యాంకు ఒక అంతర్గత ఎస్కలేషన్ మ్యాట్రిక్స్ ఏర్పాటు చేసింది, ఈ క్రింది లింక్ పైన క్లిక్ చేయడం ద్వారా దానిని ప్రాప్యత చేసుకోవచ్చు: http://bitly.ws/suvN

ఇతర వివరాలు

అంకితమై ఉన్న హెల్ప్‌లైన్:- 1800120616161

కస్టమర్ కేర్: 022 6115 6300

అంకితమై ఉన్న ఇమెయిల్ ఐడి:- Customercare@rblbank.com

డెబిట్ కార్డు పోగొట్టుకుపోవడం, చోరీ, లేదా అనధీకృత వాడకమును రిపోర్టు చేయడానికి, దయచేసి +91 22 61156300 లేదా 1800120616161 కి కాల్ చేయండి లేదా MoBank లోనికి లాగిన్ అయి "మేనేజ్ యువర్ కార్డ్స్" కు వెళ్ళండి లేదా నెట్‌బ్యాంకింగ్ పైన ఐతే రిక్వెస్టులకు వెళ్ళి మీ కార్డును బ్లాక్ చేయండి. మరిన్ని వివరాల కోసం దయచేసి ఈ URL పై క్లిక్ చేయండి: http://bitly.ws/suwH

## అస్వీకార ప్రకటన

ఆర్‌బిఎల్ బ్యాంక్ తన స్వంత విచక్షణ మేరకు, బాహ్య సేవా ప్రదాత/ల లేదా ఏజెంట్/ల యొక్క సేవలను మరియు తన ఉత్పత్తులకు సంబంధించి కావలసిన లేదా అవసరమైన షరతులపై వినియోగించుకోవచ్చు.

కార్డును స్వీకరించుట గురించి ఏదైనా కారణం చేత ఆశించబడిన తీరులో కార్డు గనక స్వీకరించబడకపోతే, లేదా ATM ధ్వంసం చేయబడి ఉంటే, లేదా విద్యుత్ వైఫల్యము వల్ల పని చేయకపోతే, ATM లో తాత్కాలికంగా తగినన్ని నిధులు లేకుంటే లేదా మరే కారణానికి కూడా బ్యాంకు ఎట్టి పరిస్థితుల్లోనూ కార్డుదారుకు బాధ్యత వహించబోదు. వాటి నుండి ఉత్పన్నమయ్యే ఏదేని పర్యవసానాత్మక లేదా పరోక్ష నష్టము లేదా దెబ్బకు బ్యాంకు బాధ్యత వహించబోదు.

నష్టబాధ్యతల యొక్క పరిమితి: ఆర్‌బిఎల్ బ్యాంక్ వెబ్‌సైట్ తో కనెక్షన్ కి సంబంధించి లేదా దాని వాడకము లేదా దానిని ఉపయోగించుటలో ఎవరేని కస్టమరు యొక్క అశక్తత, లేదా పనితీరు యొక్క ఏదేని వైఫల్యము, పొరపాటు, మినహాయింపు, ఆటంకం, లోపము, ఆపరేషన్ లేదా ప్రసారములో లోపము, కంప్యూటర్ వైరస్ లేదా లైన్ లేదా సిస్టమ్ వైఫల్యానికి సంబంధించి ఉత్పన్నమయ్యే ప్రత్యక్ష లేదా పరోక్ష, ఆకస్మిక, లేదా పర్యవసానాత్మక దెబ్బలు, నష్టాలు లేదా ఖర్చులతో సహా ఎటువంటి పరిమితి లేకుండా ఏవేని నష్టాలకు ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆర్‌బిఎల్ బ్యాంక్ బాధ్యత వహించబోదు.

- ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ సౌకర్యమును అందుబాటు చేసుకొని ఉన్న మొబైల్ కనెక్షన్/ SIM కార్డు/ మొబైల్ ఫోన్ కు సంబంధించి అన్ని రకాల వాణిజ్యపరమైన షరతులు మరియు నిబంధనల యొక్క చట్టబద్ధ సమ్మతి మరియు కట్టుబడికి కస్టమర్ బాధ్యులుగా మరియు జవాబుదారుగా ఉంటారు మరియు ఈ విషయంగా బ్యాంకు ఎటువంటి బాధ్యతనూ స్వీకరించదని అంగీకరిస్తున్నారు/తెలియజేస్తున్నారు.
- మొబైల్ నంబరు, ఇమెయిల్ ఐడి, చిరునామా మొదలగు వాటితో సహా సంప్రదింపు వివరాలలో ఏదైనా మార్పు ఉన్నట్లయితే దాని గురించి ఆర్‌బిఎల్ బ్యాంక్ కు తెలియజేయడం మరియు బ్యాంకుచే నెలకొల్పబడిన ప్రక్రియ ప్రకారము బ్యాంక్ యొక్క రికార్డులలో అట్టి సమాచారమును అప్‌డేట్ చేయించడం కస్టమరు యొక్క బాధ్యతగా ఉంటుంది. బ్యాంకు యొక్క శాసించే షరతులు మరియు నిబంధనలకు కస్టమరు కట్టుబడి ఉంటారు.
- బ్యాంకుచే ఏర్పరచబడిన షరతులు మరియు నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించినట్లుగా కనిపించినట్లయితే, డెబిట్ కార్డును బ్లాక్ చేయడానికి/ ఉపసంహరించడానికి బ్యాంకుకు హక్కు ఉంటుంది.